# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 22 జనవరి 2025 : పేజీలు 8


## అర్హత లేని వారి పెన్షన్ల తనిఖీ ప్రక్రియ



**పెనగలూరు, మేజర్ న్యూస్:** పెనగలూరు మండలంలోని పొందలూరు గ్రామంలో పెన్షన్ల తనిఖీ ప్రక్రియ కొనసాగిస్తున్నట్టుగా ఎంపీడీవో విజయ రావు పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్ళగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 8,18,900 మంది మెడిక్, వికలాంగుల పింఛన్లు తీసుకుంటున్నారు. పెద్ద సంఖ్యలో నకిలీ సర్టిఫికెట్లతో వికలాంగ పెన్షన్లను తీసుకుంటున్నట్లుగా క్షేత్ర స్థాయి నుంచి ప్రభుత్వానికి సమాచారం అందింది.దీంతో, ప్రభుత్వం ఈ తరహా పెన్షన్ల వెరిఫికేషన్ కోసం మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ పెన్షన్లు అందుకుంటున్న వారిని ఫిజికల్‌గా వెరిఫికేషన్ చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా టీమ్‌లను నియమించింది అని దీనిపై గట్టిగా కూటమి ప్రభుత్వం నిఘా ఏర్పాటు చేసిందని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్త తనిఖీలో భాగంగా పొందులూరు గ్రామ తనిఖీ నిమిత్తం డాక్టర్ ప్రతాప్, డాక్టర్ కృష్ణ చైతన్య, ఎంపీడీవో విజయ రావు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలియజేశారు.




## భూసేకరణ పనులు పూర్తిచేయండి

### - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప, మేజర్‌న్యూస్:** జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.మంగళవారం అమరావతి నుండి జాతీయ రహదారి భూసేకరణ పురోగతి పనులపై .. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్షించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఎఫ్ఓ వినీత్ కుమార్, రెవెన్యూ, జాతీయ రహదారి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విసి ద్వారా..రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ మాట్లాడుతూ జాతీయ రహదారి భూసేకరణకు సంబంధించి జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నిటిని ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. సిఎస్ విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రహదారులు నిర్మాణంకు ఎంతో ప్రాదాన్యతనిస్తున్న దృష్ట్యా జిల్లాలో నిర్మితమవుతున్న పలు ప్రాజెక్టుల జాతీయ రహదారుల భూసేకరణకు సంబంధించి అవరోధాలను అధికమించి పనులు వేగవంతం మిగతా 2లో



O/o The Tahsildar,
Rajampet
Dt: 23.12.2024.

Ref No.A/522/2024

NOTICE

(Issued U/S 7 of the Andhra Pradesh Land Encroachment Act, 1905)

It is brought to my notice that you have encroached the following scheduled land un-authorisedly, Which is objectionable as per law. The said land belongs to Government.

In this connection it is to inform you that you are required to show cause personally or in writing With in 15 as to why you shall not be evicted summarily from the land, Under Section 6(i) of the Andhra Pradesh Land Encroachment Act 1905, as to why the full assessment in writing shall not be levied on you Under Section 3 (i) or 3 (ii) of the said Act, as to why the penalty shall not be imposed on you Under Section 5 of the said Act and as to why the crops, articles, constructions, houses or any thing deposited on the land shall not be forfeited to the Government.

| Revenue Village | Survey No. & Sub Division No. | Classification | Total Extent in Acres | Extent Encroached in Acres | Nature of Encroachme[illegible] |
|---|---|---|---|---|---|
| Tallapaka | 1080 | Tank Bed (Cheruvu Thotti) | 13.15 | 0.72 | Constructed Road to Annamac[illegible] Coll[illegible] |
| Tallapaka | 1082 | Tank Bed (Cheruvu Thotti) | 7.82 | 0.76 | Co[illegible] Annam[illegible] Coll[illegible] |

Tahsildar
Rajampet

To

1.The Village Revenue Officer, Tallapaka Village, Rajampet Mandal to serve Notice and submit to this office .
2.Copy to Sub-Collector, Rajampet for favour of Information.
3. Copy to District Collector, Rayachoty for favour of Information.

## చెరువు తొట్టెలో ఫోర్ లేన్ ఉంటుందా.. ఊడుతుందా...?

### - రెండు వారాల నోటీసు గడువు దాటి మరో రెండు వారాలైంది

### -రైతులకు వర్తించే రూల్ పెద్దలకు వర్తించవా?

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** తాళ్లపాక చెరువు తొట్టెలో యూనివర్సిటీ యాజమాన్యం అక్రమంగా వేసుకున్న ఫోర్ లేన్ ఇప్పటికీ అలాగే ఉంది. గత నెల 'సూర్య' నేటి దినపత్రికలో "చెరువు తొట్టెలో ఫోర్ లేన్ వేసుకోవచ్చా'? అనే శీర్షికన ఈ ఫోర్ లేన్ రోడ్డుపై డిసెంబర్ 23వ తేదీన కథనం ప్రచురితమైంది. తహశీల్దారు అప్పటికప్పుడే స్పందించి 15 రోజుల్లో ఆ రోడ్డు తొలగించాలని ఆదేశిస్తూ ఆ యూనివర్సిటీ యాజమాన్యానికి నోటీసు ఇచ్చారు. అయితే ఈ విషయం గోప్యంగా ఉండిపోయింది. జనవరి 7వ తేదీన ఆ యూనివర్శిటీ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొంటున్నారని తెలియడంతో ఆయన రాకను వ్యతిరేకిస్తూ కొందరు సామాజిక కార్యకర్తలు గళం విప్పారు. ఆ యూనివర్సిటీ చెరువులో ఉందని, ఇరవై ఏళ్లుగా పంచాయతీ పన్ను రూ.50 లక్షలు కట్టలేదని, దానికి వేసుకున్న రోడ్డు కూడా చెరువు తొట్టెలో ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆ దిశగా వార్తా కథనాలతో పాటు పన్ను బకాయిలకు సంబంధించి పంచాయతీ అధికారులు ఇచ్చిన నోటీసు, చెరువులో రోడ్డు తొలగించాలంటూ తహశీల్దారు ఇచ్చిన నోటీసు కూడా ఆయనకు పంపారు. ఈ సందర్భంగా తహశీల్దారు ఇచ్చిన నోటీసు వెలుగులోకి వచ్చింది.

**రోడ్డు తొలగించే దమ్ము అధికారులకు ఉందా?**

తహశీల్దారు 15 రోజులు టైంపెట్టి నోటీసు ఇచ్చినా చెరువులో రోడ్డు తొలగిస్తారంటే జనాలు ఏమాత్రం నమ్మడం లేదు. ఆ రోడ్డు పోతే యూనివర్శిటీకి తలకాయ తీసేసినట్టేననీ, అందువల్ల కోట్లు పోసి అధికారులను కొని పడేస్తారని, కోర్టులకుపోయి స్టేలు తెచ్చుకుంటూ ఉంటారని అంటున్నారు. కొందరు మాత్రం నోటీసు ఇవ్వడం మామూలు విషయం కాదని, నోటీసు ఇచ్చాక యాక్షన్ తీసుకోవడం చాలా సులువని చెబుతున్నారు. ఎవరి హవా అయినా కొంతకాలమేనని చెబుతూ అధికారులపై విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఈపరిస్థితుల్లో ఆ నోటీసులో ఏముంది, ఆ ప్రకారం అధికారులు ఏం చేయవచ్చు, యూనివర్శిటీ యాజమాన్యం హైకోర్టుకు వెళ్లడానికి అవకాశం ఉందా? అనే విషయాలపై తాళ్లపాక, బోయినపల్లె వాసులు విస్తృతంగా చర్చించుకుంటున్నారు.

ప్రజల ప్రాణాలు పోయినా పట్టించుకోరా ...8లో

## నాడు అరాచకం..నేడు అభివృద్ధి

### -ఏడు నెలల్లోని లక్షల కోట్లలో రాష్ట్రంలో అభివృద్ధి పనులు

### -రాష్ట్రం అభివృద్ధి దిశలో పయనం -వైసిపిపై చమర్తి ఫైర్

### -వైసిపి హయాంలో జరిగిన అవినీతి బట్టబయలు చేస్తాం.




**రాజంపేట, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు కావాల్సింది అరాచకం కాదని అభివృద్ధి అని,గత ప్రభుత్వంలో అరాచక పాలన చూసి ప్రజలు ప్రస్తుతం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పాలన చూస్తున్నారని తెలుగు దేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. మంగళవారం రాజంపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం నందు మిగతా 2లో

## నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చూస్తాం

### -దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎంపి



**సింహాద్రిపురం, మేజర్ న్యూస్ :** సింహాద్రిపురం మండల పరిధి గ్రామంలో దెబ్బతిన్న పంటలకు సంబంధించిన రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని ఎంపీ అవినాష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం తన నివాసం దగ్గరకు వచ్చిన నాయకులు,కార్యకర్తలు,ప్రజలతో మాట్లాడి అనంతరం సింహాద్రిపురం మండలంలోని అహోబిలం గ్రామంలో రసాయనిక ఎరువులు వాడటం వల్ల దెబ్బతిన్న పంటని మరియు నక్కలపల్లి గ్రామం లో కాలువ ప్రక్కన భూములు జవుకు వలన దెబ్బతిన్న పంటలను సంబంధిత అధికారులు మరియు రైతులతో కలిసి పరిశీలించిన పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి అంతకుముందు సింహాద్రిపురంలో ఇటీవల మరణించిన కార్యకర్తల ఇంటికి వెళ్లి వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల నాయకులు రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై లైంగిక దాడి

### -గర్భం దాల్చడంతో అబార్షన్ -నిందితుడిపై పోక్సో కేసు నమోదు




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** బాలిక పై లైంగిక దాడికి పాల్పడి ఆమెను గర్భవతిని చేసిన ఘటన అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పదో తరగతి చదువుతున్న బాలిక హెచ్ఐవీ నివారణ మందుల కోసం నెల నెలా మిగతా 2లో

## పశు ఆరోగ్య శిబిరంతో రైతులకు అవగాహన



**వీరబల్లి. మేజర్ న్యూస్:** మండలంలో గత సోమ వారం నుండిపశు ఆరోగ్య శిబిరంలో నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వీరబల్లి పంచాయతీలో నాయన వారిపల్లెలో పశు ఆరోగ్య శిబిరమును నిర్వహించడం జరిగింది. పశుసంవర్ధక శాఖ వారి పరిధిలో ఈ శిబిరాలను మండలంలో నిర్వహించడం జరుగుతున్నది. డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా రైతులకు పశువులపై వాటి జబ్బులు పట్ల ముందు జాగ్రత్తలు ఎలా తీసుకోవాలన్నది పై విషయాలు పైన అవగాహన కలిగించారు. అదేవిధంగా పశువులకు పశు వైద్య సిబ్బంది ద్వారా చికిత్సలు నిర్వహించారు. గర్భ కోస చికిత్సలు, కృత్రిమ గర్భధారణ, ఆవులు గేదెలు దూడల్లో గొర్రెలు మరియు మేకలలో నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగింది. దాదాపు 100 పైగా పశువులకు చికిత్సలు నిర్వహించడం జరిగింది. మండలంలోని పశువైద్య సిబ్బంది ఒక టీముగా వెళ్లి ఈ వైద్య శిబిరాలను నిర్వహించడమే కాకుండా పశు వులకు వైద్య చికిత్సలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో విఎల్‌వో జయప్రకాష్, వైద్య సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఎస్.ఆర్.క్యాటరింగ్ ఈవెంట్స్ ప్రారంభం

**- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా**





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని కమ్మగడ్డ వీధి నందు ఎస్.ఆర్ క్యాటరింగ్ ఈవెంట్స్ ను సోమవారం మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా అట్టహాసంగా ప్రారంభించారు.ముందుగా క్యాటరింగ్ ప్రొపరేటర్ ఎస్.ఆర్.షంషీర్ ఎమ్మెల్యే,టిడిపి నాయకులకు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లి పట్టణ ప్రజలకు రుచికర,శుచికరమైన మాంసాహార,శాఖాహార భోజనాలు సిద్ధం చేయడానికి ఎస్.ఆర్.క్యాటరింగ్ ఈవెంట్స్ చక్కని వేదిక అన్నారు.క్యాటరింగ్ రంగంలో ఎస్.ఆర్ షంషీర్ అద్భుత ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం షంషీర్ మాట్లాడుతూ తమ ఆహ్వానం మేరకు క్యాటరింగ్ సర్వీసెస్ ప్రారంభోత్సవానికి చేసిన ప్రజా నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు కృతజ్ఞతలు తెలిపారు.తమ క్యాటరింగ్ సర్వీసెస్ నందు అన్నిరకాల మాంసాహార,శాఖాహార వంటకాలు ఆర్డరుపై సిద్ధం చేసి ఇస్తామన్నారు.ముఖ్యంగా వివాహాలు,ఇతర శుభకార్యాలకు మా క్యాటరింగ్ సేవలు వినియోగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.అనంతరం అందరికీ మంచి విందు భోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,ఆర్.జె.వెంకటేష్ మరియు పెద్దఎత్తున టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలపజాతిచెట్ల పెంపకంపై శిక్షణా కార్యక్రమం

**కలికిరి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కలికిరి మండలం కృషి విజ్ఞాన కేంద్రం నందు కలప జాతి చెట్ల పెంపకం గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టి ఓ ఎఫ్ ఐ రాష్ట్ర అసోసియేట్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవి జాతి చెట్ల పై అవగాహన పెంచి, రైతులకు కలప జాతి చెట్ల పెంపకం, అగ్రోఫారెస్ట్రీ విధానం, చెట్టు జాతులు, కార్బన్ క్రెడిట్స్ లాంటి అంశాలపై పరిజ్ఞానం అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకుని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం రెండు దశలుగా అమలవుతుందన్నారు. దశ 1లో ఐదు రోజుల శిక్షణ జరుగుతుంది, ఇందులో నాలుగు రోజుల తరగతులు మరియు ఒకరోజు క్షేత్ర ప్రదర్శన ఉంటుంది. ఈ కార్యక్రమం లో 70 మంది మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు వీరు హార్టికల్చర్, డి ఆర్ డి ఏ, ఎన్ జి ఓలు , ఎఫ్ పి ఓలు, ఎస్ హెచ్ జిలు మరియు అభ్యుదయ రైతులు ఉన్నారు. దశ 2లో, మాస్టర్ ట్రైనర్లు గ్రామస్థాయిలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, 5,000 మందికి పైగా రైతులను అగ్రోఫారెస్ట్రీపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారి ఎస్ శ్రీనివాసులు (సబ్ డి ఎఫ్ ఓ ), పి రవిచంద్ర బాబు హార్టికల్చర్ అధికారి (డి హెచ్ ఓ ),బి . సత్యనారాయణ పీడీ డి ఆర్ డి ఏ, ధర్మరాజు డీపీఎం, కలికిరి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.కే మంజుల సమక్షంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం టి ఓ ఎఫ్ ఐ రాష్ట్ర అసోసియేట్ సతీష్ మరియు టీం సమన్వయించారు.ఈ శిక్షణా కార్యక్రమం సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఒక కీలక అడుగు అని ఈ అంశాలను రైతులకు చేరవేయవలసిన అవసరం వున్నదని ముఖ్య అతిధులు తెలియజేశారు.




## భూసేకరణ పనులు పూర్తి చేయండి

**(మొదటి పేజీ తరువాయి)**చేయాలన్నారు. దీనికి సంబంధించి రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు, జాతీయ రహదారుల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.జాతీయ రహదారి భూసేకరణ పనుల త్వరితగతిన పూర్తవడానికి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని పూర్తి చేయాలన్నారు. జాతీయ రహదారి భూసేకరణ పెండింగ్ పనులు సంబంధిత ఆర్డీఓ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.టైటిల్ వివాదాలు,రెవిన్యూ భూ వివాదాలకు సంబంధించి ఓపెన్ ఫోరం ఏర్పాటు చేసి గ్రామాల వారిగా ప్రజలతో మాట్లాలి భూ సమస్యలను పరిష్కరించాలన్నారు.భూ సేకరణ చట్టం, పెండింగ్ ఆర్%డ%ఆర్ సమస్యలపై అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఫిబ్రవరి చివరి నాటికల్లా భూసేకరణ పనులు అన్నింటిని పూర్తి చేస్తామని చీఫ్ సెక్రటరీకి జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు నేషనల్ హైవేస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి, ఎన్ హెచ్ ఏ ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ అశోక్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ నేషనల్ హైవేస్ విజయ్ భాస్కర్ రెడ్డి, పులివెందుల ఆర్టీవో చెన్నయ్య, జమ్మలమడుగు ఆర్డిఓ సాయి శ్రీ,,బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు, తదితర అధికారులు, పాల్గొన్నారు.

## నాడు అరాచకం నేడు అభివృద్ధి

**(మొదటి పేజీ తరువాయి)**ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం పై చమర్తి జగన్ మోహన్ రాజు మండిపడ్డారు.వైసీపీ పాలనలో ప్రజా సంక్షేమాన్ని,రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసి,శాండ్,ల్యాండ్, మద్యం, మట్టి మాఫియా తో వైసీపీ నాయకులు కోట్ల రూపాయలు దోచుకున్నారని చమర్తి జగన్ మోహన్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.గత ఐదు సంవత్సరాల పరిపాలన కాలంలో వైకాపా నాయకులు అరాచకాలు సృష్టించి వారి జేబులు విప్పుకోవడానికి ఐదు సంవత్సరాల కాలనీ దోచుకో దాచుకో అన్న చందంగా వైకాపా నాయకులు మార్చుకున్నారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు ఏడవకముందే ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఘనత ఒక్క ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రమణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి అబూబకర్, మాజీ రాష్ట్ర డైరెక్టర్ గుల్జార్ భాష, మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, మైనారిటీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్కె క్రీమ్, మాజీ మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు,టిడిపి నాయకులు పాల్గొనడం జరిగింది.

## బాలికపై లైంగిక దాడి

**(మొదటి పేజీ తరువాయి)**రాయచోటి ప్రభుత్వాస్పత్రికి వస్తుంది. అలా వచ్చిన సమయంలో ఆస్పత్రిలో రోజువారీ వేతనంపై పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ విజయ్ కుమార్ ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు.దీంతో బాలిక గర్భవతి అయింది. ఏడు నెలల గర్భిణికి ఆస్పత్రిలోని ఓ నర్సు సాయంతో అబార్షన్ చేయించాడు. విషయం బాలిక కుటుంబానికి తెలియడంతో వారు ఆదివారం రాయచోటి పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ మేరకు పోక్సో కేసు నమోదు చేసినట్టు అర్బన్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. విజయ్ కుమార్ ని అదుపులో కి తీసుకున్నట్టు పోలీసులు చెప్పారు.

**మైనర్ బాలిక అత్యాచారంపై డిఎస్పీ విచారణ:** రాయచోటిలో 16 ఏళ్ల మైనర్ బాలికపై జరిగిన అత్యాచార సంఘటనపై డిఎస్పి కృష్ణమోహన్ మంగళవారం విచారణ చేపట్టారు. బాలికపై జరిగిన అత్యాచార సంఘటనపై రాయచోటి పోలీస్ స్టేషన్ లో ఫోక్సో కేసు




నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసు విషయంపై మంగళవారం రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, కడప రిమ్స్ ఆస్పత్రులలో మైనర్ బాలికకు జరిగిన సంఘటనపై డిఎస్పీ విచారణ చేశారు. హెచ్ఐవి బాధితురాలిగా ఉన్న ఆ చిన్నారికి అందుతున్న వైద్యం, బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన ల్యాబ్ టెక్నీషియన్ విజయ్ కుమార్ విధి నిర్వహణపై ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో కలిసి ఆరా తీశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అకస్మిక తనిఖీ





**సంబేపల్లి మేజర్ న్యూస్:** సంబేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మలేరియా అధికారి డాక్టర్ లక్ష్మణ్ నాయక్ జాయింట్ డైరెక్టర్ త్యాగరాజ్ మంగళ వారం ఆకస్మిక తనిఖీ చేసిఆసుపత్రిలోనే రికార్డులను ల్యాబ్ రికార్డులను పరిశీలించారు అక్కడ ఉన్న సిబ్బందికి పలు సలహా సూచనలు తెలియజేశారు మలేరియా డెంగ్యూ జ్వరాలపై అప్రమత్తంగా తెలియజేశారు. అనంతరం మండల పరిధిలోనే ప్రకాష్ నగర్ కాలనీ యందు జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం 104 సేవలను ఆయన తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రబలవే మలేరియా డెంగ్యూ జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు గ్రామాలలో నీటి నిలువలు లేకుండా లార్వాలు అభివృద్ధి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే పాటించాలని ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో సంబేపల్లి వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ రెడ్డి సబ్ యూనిట్ అధికారులు వై ప్రసాద్ యాదవ్ ఎం జయరామయ్య నిత్యపూజయ్య హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్ ఏఎన్ఎంలో ఆశా వర్కర్లు 104 సిబ్బంది పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఎమ్మెల్యే తనయుడు జునైద్ అక్బరి జన్మదిన వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు,కార్యకర్తలు**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే షాజహాన్ బాషా తనయుడు, యువనాయకుడు జునైద్ అక్బరీ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్యంగా షంషీర్,రఘుపతి నాయుడు,బాలమాలి శేఖర్,జోళపాలెం దేవేంద్ర, రాజేష్,బాబా,ముసలికుంట నాగయ్య, కమలామర్రి కృష్ణ,బీదం గురునాథ్ యాదవ్,జీవి నాయుడు,యర్రబల్లి వెంకటరమణారెడ్డి, తమ్మిశెట్టి రామకృష్ణ,డ్యాన్స్ రెడ్డెప్ప,మంగళ ప్రభాకర్,సాయి,బైగారి రాజా నాయుడు తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి,శాలువాతో పుట్టినరోజు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన తండ్రి,ఎమ్మెల్యే షాజహాన్ బాషా అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం యువ నాయకుడు జునైద్ అక్బరి కృషి చేస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీలో ఉన్నత పదవులు అలంకరించాలని,ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.అదేవిధంగా చిన్నమహేష్ ఆధ్వర్యంలో కూరపర్తి ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జునైద్ అక్బరీ మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# జిల్లాలో వైకాపా యువజన విభాగం బలోపేతానికి కృషి చేయండి



– నూతన అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డికి నిస్సార్ అహ్మద్ సూచన

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లాలో వైకాపా యువజన విభాగం బలోపేతానికి కృషి చేయాలని యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన శివప్రసాద్ రెడ్డికి మదనపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ సూచించారు.మంగళవారం శివప్రసాద్ రెడ్డి మదనపల్లిలో నిస్సార్ అహమ్మదును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ప్రకటించారు.మదనపల్లె నియోజకవర్గంలో యువజన విభాగాన్ని పటిష్టం చేసి రాబోయే ఎన్నికలలో మదనపల్లె నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి, జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించారు.తన ఎంపికకు సహకరించిన నిస్సార్ అహ్మద్,పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాన న్నారు.అనంతరం నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ వైకాపా యువజన విభాగాన్ని శివప్రసాద్ రెడ్డి సమర్ధవంతంగా ముందుకు నడిపిస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ. కరీముల్లా,జెసిఎస్ ఇంచార్జ్ అనంత మునిశేఖర్,కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్, కొత్తపల్లి మహేష్ బాబు మరియు వైసీపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక

ఈఓ పీఆర్డి దిలీప్ కుమార్ నాయక్



**తంబళ్లపల్లె జనవరి 21 మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పీహెచ్సీ పెన్షన్ లబ్ధిదారుల విచారణ నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నట్లు ఈఓఆర్డి దిలీప్ కుమార్ నాయక్ తెలిపారు. మంగళవారం పెన్షన్ ల విచారణ కు ఉన్నత వైద్యాధికారులు డాక్టర్ రామ్మోహన్, డాక్టర్ సునీల్ దత్, కోసువారిపల్లి మెడికల్ ఆఫీసర్ ముని కుమార్ ల ఆధ్వర్యంలో కుక్కరాజుపల్లె సచివాలయ పరిధిలో ఐదు పెన్షన్లు, కోటకొండ లో 8, రేణుమాకులపల్లిలో4, కన్నె మడుగు లో 7, ఎద్దుల వారి పల్లి లో 5 పెన్షన్ లబ్ధిదారులను విచారించి వారి ఆరోగ్య పరిస్థితి పై డాక్టర్ల బృందం ఆరా తీశారు. ప్రతి లబ్ధిదారున్ని విడివిడిగా వారికి ఇచ్చిన సర్టిఫికెట్లు, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి పై నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఓఆర్టి దిలీప్ కుమార్ మాట్లాడుతూ నేడు అయిదు పంచాయతీలలో పిహెచ్సి పెన్షన్ లబ్ధిదారుల విచారణ జరిగిందని బుధవారం మండలంలోని ఏడు సచివాలయ పరిధిలోని పీహెచ్సీ పెన్షన్ లబ్ధిదారుల విచారణ జరుగుతుందని మండలం మొత్తం 89 మంది పిహెచ్సి పెన్షన్ పొందుతున్నట్లు చెప్పారు. విచారణచేపట్టినడాక్టర్ల అభివృద్ధి విచారణ నివేదికలు నిక్షిప్తం చేసి ఉన్నతాధికారులకుప పంపనున్నట్లు తెలిపారు. వారి వెంట స్థానిక ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కోటకొండ విగ్రహాలను తనిఖీ చేసిన తహశీల్దార్




**తంబళ్లపల్లె జనవరి 21 మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలం కోటకొండ పంచాయతీ ఏటిగడ్డ పల్లెకు సమీపంలోని వ్యవసాయ పొలంలో రెండు దేవత విగ్రహాలు బయటపడిన విషయం పాఠకులకు తెలిసిందే. దీనిపై స్పందించిన తంబళ్లపల్లె తాసిల్దార్ హరిప్రసాద్ మంగళవారం కోటకొండ ఏటిగడ్డ పల్లె సమీపంలో బయటపడిన విగ్రహాలను తనిఖీ చేశారు. ఈ ప్రాంతంలో పురాతన ఆలయ ఆనవాళ్లు ఉన్నాయా స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు పూర్వం ఆ ప్రాంతంలోఒకపురాతనఆలయంఉండేదని కాలక్రమేనా శిధిలమై పోయి ఉంటుందని మరికొందరు కోటకొండ చెరువు వద్ద గల గంగమ్మ పురాతన ఆలయం ఉండేదని అప్పట్లో కోట కొండ చెరువు తెగి ఆ విగ్రహాలు ఆవు నీటి ప్రవాహంలో కొట్టుకొనిపోయి ఏటిగడ్డ పల్లె వద్ద మట్టిలోపూడి పోయి ఉంటాయని చెప్పుకుంటున్నారు. ఏది ఏమైనా పురాతన విగ్రహాలు బయటపడడంతో స్థానిక ప్రజలు ఆ విగ్రహాలకు పూజలునిర్వహిస్తున్నారు.తాసిల్దార్‌వెంటకానిస్టేబుల్ రమణ, స్థానిక రెవెన్యూ ఆఫీసర్, వీఆర్ఏలు, ప్రజలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఎస్.ఆర్.క్యాటరింగ్ ఈవెంట్స్ ప్రారంభం





– ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని కమ్మగడ్డ వీధి నందు ఎస్.ఆర్ క్యాటరింగ్ ఈవెంట్స్ ను సోమవారం మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా అట్టహాసంగా ప్రారంభించారు.ముందుగా క్యాటరింగ్ ప్రొపరేటర్ ఎస్.ఆర్.షంషీర్ ఎమ్మెల్యే, టిడిపి నాయకులకు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లి పట్టణ ప్రజలకు రుచికర,శుచికరమైన మాంసాహార, శాఖాహార భోజనాలు సిద్ధం చేయడానికి ఎస్.ఆర్. క్యాటరింగ్ ఈవెంట్స్ చక్కని వేదిక అన్నారు. క్యాటరింగ్ రంగంలో ఎస్.ఆర్ షంషీర్ అద్భుత ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం షంషీర్ మాట్లాడుతూ తమ ఆహ్వానం మేరకు క్యాటరింగ్ సర్వీసెస్ ప్రారంభోత్సవానికి చేసినప్రజా నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు కృతజ్ఞతలు తెలిపారు.తమ క్యాటరింగ్ సర్వీసెస్ నందుఅన్ని రకాలమాంసాహార,శాఖాహార వంటకాలు ఆర్డరుపై సిద్ధం చేసి ఇస్తామన్నారు.ముఖ్యంగా వివాహాలు ,ఇతర శుభకార్యాలకు మా క్యాటరింగ్ సేవలు వినియోగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం అందరికీ మంచి విందు భోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్‌నాదెళ్లవిద్యాసాగర్,ఆర్.జె.వెంకటేష్ పెద్ద ఎత్తున టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిట్స్‌లో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఫ్యూచర్ స్కిల్స్ అంశంపై వర్క్‌షాప్



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు స్కిల్ డెవలప్మెంట్ సెల్ వారు ఐబిఎమ్ ఎడ్యునెట్ స్కిల్ బిల్డ్స్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఫ్యూచర్ స్కిల్స్ అను అంశంపై వర్క్‌షాప్ ను కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు నిర్వహించారు.ఈ కార్యకమానికి ముఖ్య అతిథిగా ఎమ్.అశ్విని కుమార్,సబ్జెక్ట్ ఎక్సపెర్ట్, (ఈడియూ నెట్ ఐబిఏం) పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్ అనేది ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థికి ఎంతో అవసరమన్నారు.ఏఐలో ఏదైనా నచ్చిన విభాగాన్ని ఎంచుకుని దానికి సంబం ధించి ఒక కోర్సును క్షుణ్ణంగా నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు వాటిపై ఉద్యోగాల్లోకి వెళ్లే వీలుంటుం దని,ఇందుకోసం మారుతున్న టెక్నాలజీని ఎప్పటి కప్పుడు తెలుసు కుంటూ ఉండాలన్నారు. ఇందులో స్కిల్‌ను దినదినాభివృద్ధి చేసుకోవడం కూడా చాలా ముఖ్యమని, వీటిపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా డీప్ లెర్నింగ్ అనేది ఏఐలో ట్రాన్స్ఫర్మేటివ్ విభాగం, సొంతంగా నడిచే వాహనాల దగ్గర్నుంచి జీపీటీ–4 వంటి అడ్వాన్స్ లాంగ్వేజ్ మోడల్స్ వరకూ అందులోను ఉపయోగంఉంటుందని,ఇదిప్రధానంగా ఫౌండేషనల్ మెషిన్ లెర్నింగ్,ఏఐ అంశాల మీద ఆధారపడి ఉంటుందన్నారు.డేటాప్రాసెసింగ్,డెసిషన్ మేకింగ్ లో మనుషుల మెదడు పనిచేసే విధంగానే పని చేస్తుందని,ఇందులోరాణించేందుకు డేటాస్ట్రక్చర్స్, మానిప్యులేషన్,మెషిన్ లెర్నింగ్ థియరీ అప్లికేషన్స్ మీద ప్రాథమికంగా అవగాహన పెంచుకోవాలన్నారు.ప్రోగ్రామింగ్,డీప్‌లెర్నింగ్ థియరీఅప్లికేషన్ మీదకూడాఅవగాహనఉండాలన్నారు.కార్యక్రమంలోకళాశాలవైస్‌ప్రిన్సిపాల్‌డాక్టర్ రామనాథమ్, కో–ఆర్డినేటర్‌డాక్టర్‌తురైరాజ్‌విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలు చేడు వ్యసనాలను దూరంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎఎస్ఐ శంకర్ నాయక్

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల (బాలికల) పాఠశాల మరియు కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ నాగేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన మహిళలు నేరాల నుండి రక్షణ, డ్రగ్స్, సైబర్ క్రైమ్స్ కార్యక్రమానికి ఏఎస్ఐ శంకర్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు చదువుపై దృష్టి సాధించి ఉపాధ్యాయులకు పాఠశాలకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. పురుషులతో సమానంగా మహిళల అన్ని విషయాల్లో తమ సత్తా చాటుతున్నారు అని, చదివి మంచి స్థాయిలో ఉంటేనే సమాజంలో గౌరవం దక్కుతుందని, ఇప్పటినుండి మీరు వేసే ప్రతి అడుగు మీ భవిష్యత్తుకు దారి చూపుతోందని ఆయన అన్నారు. ప్రస్తుతం విద్యార్థులు చదువుపై దృష్టి తగ్గించి ఇతర వ్యసనాలపై మొగ్గు చూపుతున్నారని వారి భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతుందని తెలిపారు. విద్యార్థి దశ నుండే మీ భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలని ఆయన అన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



వాహనదారులకు సూచనలిస్తున్న ఎఎస్ఐ

**నందలూరు మేజర్‌న్యూస్:** వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి అని ఎఎస్ఐ శంకర్ నాయక్ అన్నారు. బస్టాండ్ లోని నాలుగు రోడ్ల కూడలిలో వాహనాలు ఎక్కడ అంటే అక్కడ నిలుపడం ద్వారా ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని , ట్రాఫిక్ పోలీసులు జరిమానాలు విధించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ప్రధాన రహదారి కావడంతో అధికంగా వాహనం తిరుగుతాయి, కనుక ఆటోలు, ద్విచక్ర వాహనదారులు ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయకుండా వారికి కేటాయించినచోటుమాత్రమేవాహనాలునిలుపుకోవాలని ఆయన తెలియజేశారు. ఆయనతోపాటు హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## దివ్యాంగులకు వీల్ చైర్,వినికిడి యంత్రం అందజేత

– వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి వెల్లడి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా వికలాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారి సహకారంతో మదనపల్లె మండలం,కోళ్లబైలు పంచాయతీ, అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థ ఆవరణంలో వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి,తంబళ్లపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి ఆదేశాల మేరకు వీల్ చైర్ మరియు మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు వినికిడి యంత్రాలను అందజేశారు. వాయల్పాడు,తోటవీధిలో నివాసముంటున్న బి.శ్రీకాంత్ అనే దివ్యాంగునికి,వెలుగు సంస్థ ఆవరణంలో వీల్ చైరును అందించారు. అదేవిధంగా మదనపల్లి పట్టణం రామారావు కాలనీలో నివాసం ఉంటున్న ఎస్.నజీర్ అనే దివ్యాంగునికి వినికిడి యంత్రాలను వెలుగు సంస్థ ఆవరణంలో అందజేశారు.అడిగిన వెంటనే ఎంతో సేవ దృక్పథంతో ఈ ఉపకరణాలను అందించినందుకు బి.శ్రీకాంత్,ఎస్.నజీర్ వారి కుటుంబ సభ్యులు ఉదయ్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.





# ఏపీ ప్రయోజనాలకై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ

– విశాఖ ఉక్కు విషయంలో మాట నిలుపుకున్న కూటమి ప్రభుత్వం – ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** విశాఖ ఉక్కు విషయంలో ప్రభుత్వం మాట నిలుపుకుందని,ఏపీ ప్రయోజనాల కొరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని మదనపల్లె ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మేందుకు సర్వం సిద్ధం చేసిందని అసెంబ్లీలో మంత్రి మండలి సైతం తీర్మానించిందని, అయితే అప్పట్లో ప్రతిపక్షాల పెద్దఎత్తున పోరాటం చేయడంతో కాపాడుకోగలిగామన్నారు. ప్రస్తుతం కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని, అందు కుగాను రూ.11,400 కోట్ల నిధులు మంజూరు చేయడం శుభసూచికమన్నారు.వైకాపావిధానాల తోఅభి వృద్ధిలో ఆంధ్ర ప్రదేశ్ పూర్తిగా వెనుకబడి పోయిందని,ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నారని కొనియాడారు. వైకాపా నాయకులు,ఆ పార్టీ అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి తమ ఉనికిని కాపాడు కోవడానికి కూటమి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆ పార్టీని రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని స్పష్టం చేశారు. అనంతరం రామసముద్రం మండలం నుండి తిరుమలపాదయాత్రకువెళ్తూక్యూలైనులో గాయ పడిన ఇరువురికి రూ.2 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు.ఈకార్యక్రమంలోటౌన్ బ్యాంక్‌చైర్మన్ నాదెండ్లవిద్యాసాగర్,నాగూర్ వలి, షంషీర్, బాలుస్వామి,కౌన్సిలర్ నాగార్జున బాబు,నవీన్ చౌదరి,మాకినేని చంద్రశేఖర్,కత్తి లక్ష్మన్న,చుక్కా విజయ్ కుమార్,బీదం గురునాథ్ యాదవ్,పూల మురళి,మడితం రమణ,జీవి నాయుడు,పూలకుంట్ల హరిబాబు,బావాజాన్,గురు మంచూరు,రెడ్డిబూ,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలపై సీఐకి వినతి పత్రం

– పంతగాని నరసింహా ప్రసాద్



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం రాళ్లచెరువు పల్లి లో ఇటీవల కొంతమంది టిడిపి అని వైసిపి అని పార్టీలు మారుతూ ఎట్టకేలకు సూర్య ప్రకాష్ నాయుడు సంబంధించిన భూమిని గత నాలుగు రోజులుగా ఆక్రమణ చేయాలనే ఉద్దేశంతోచంగయ్య, పండా లక్ష్మయ్య లు యదేచ్ఛగా సూర్య ప్రకాష్ నాయుడు కు చెందిన భూమినిచేసే కబ్జా చేసే ప్రయత్నంలో సమాచారాన్ని తెలుసుకున్న పంతగాని నరసింహ ప్రసాద్ ఈ విషయాన్ని వెంటనే రైల్వే కోడూరు రూరల్ సిఐ దృష్టికి తీసుకెళ్లి నట్లుగా పంతగాని నరసింహ ప్రసాద్ తెలిపారు. అయితే కబ్జా చేసే చెంగయ్య, పండా లక్ష్మయ్య లకు ఎటువంటి ఆన్లైన్ గాని పాసుబుక్కులుగాని లేవని కేవలం కొంతమంది అండదండలతో భూమిని కాజేసే ప్రయత్నం చేస్తున్నారనిదీనిపై సంబంధిత పోలీస్ అధికారులకు తెలియజేస్తున్నామనిఆయనఅన్నారు. శాంతియుతంగా భూమి వ్యవహారాలు న్యాయ విచారణ చేసి బాధితుడికి న్యాయం చేయాలని పంతగాని నరసింహ ప్రసాద్ రూరల్ సీఐ వెంకటేశ్వర్లకు వినతిపత్రాన్ని అందజేశారు. తెలుగుదేశం పార్టీలో ఉండి కూడా తమ అనుచరులకు అన్యాయం జరిగితేసహించననిఈవిషయాన్నిరాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా తీసుకెళ్తామని ఆయనఅన్నారు.భూకబ్జాలంటేముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అత్యంత ఆగ్రహిస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సూర్య ప్రకాష్ నాయుడు, కస్తూరిదినేష్ నాయుడు,ఎస్కేగౌస్ అంకిపల్లి మధు,శివటిడిపినాయకులుతదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేని కలిసిన వైసిపి నాయకులు

**కలికిరి మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని కలికిరి మండల వైసీపీ నాయకులు కలిసినట్లు వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ నాయకులు వి హరి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలి నందు ఆయనను శాలవతో సన్మానించి పుష్ప గుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిసి రాజకీయ పరిణామాలపై చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూరాష్ట్రంలోప్రజావ్యతిరేకపాలన జరుగుతుందనివచ్చే ఎన్నికల్లో వైసిపి గెలవడం ఖాయమని, నాయకులు కార్యకర్తలు అధైర్య పడవద్దని ధైర్యం చెప్పారు.మండలకన్వీనర్‌చింతలరమేష్‌రెడ్డి, నాయకులు మహేందర్ రెడ్డి, మధు రెడ్డి, రత్న శేఖర్ రెడ్డి, జేఏసీ వ్యవస్థాపకులు హనీఫ్, భాను ప్రకాష్, డ్రైవర్ విజయ్, డిజె శ్యాముల్, మధు పాల్గొన్నారు.



# కంపచెట్ల మధ్య పీలేరు వారపు సంత





**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు పట్టణంలో ప్రతి మంగళవారం జరిగే వారపు సంతలో వ్యాపారస్తులు కొనుగోలుదారులు కంపచెట్ల మధ్య జరుపుకొనుచున్నారు. ఈ వారపు సంతకు100 సంవత్సరాల చరిత్ర ఉన్నది. అన్నమయ్య, చిత్తూరు జిల్లాలలో జరిగే వారపు సంతలలో పీలేరు వారపు సంత ప్రథమ స్థానంలో ఉన్నది. ఇతర జిల్లాలు మండలాల నుండి వ్యాపారస్తులు ఎక్కడికి వచ్చి సరుకులు కొనుగోలు చేస్తుంటారు. ప్రతి సంవత్సరం మార్చి నెలలో వేలం పాటలు పంచాయతీలో నిర్వహిస్తారు. ఒక వారపు సొంత మాత్రం సుమారు 20 లక్షల నుండి 25 లక్షల వరకు పలుకుతున్నది. కనీస వసతులు లేవు. ఈ సంత జాగా విస్తీర్ణం సుమారు 10 ఎకరాలు వెలుగు సమాఖ్య, ఉపాధి హామీ, టెలిఫోన్ కార్యాలయం, సిబ్బందికి క్వార్టర్స్ నిర్మాణం సచివాలయ భవనం, విలేజ్ క్లినిక్, చేపల మార్కెట్, పట్టు పరిశ్రమ, ఐ సి సిడిఎస్ కార్యాలయం , పాలకవర్గాలు వారి సొంత జాగా భావించి దానం చేశారు. కొంత ఖాళీ జాగా ఉన్నది అందులో కంప చెట్లు పెరిగాయి పట్టణంలోని మట్టిని క్వార్టర్స్ నిర్మాణాలకు ఉపయోగించిన వేస్ట్ మట్టిని ఈ సంత జాగాలోవేస్తున్నారు.సంతతర్వత మిగిలిన రోజులలో ఆసాంఘిక కార్యకలాపాలతో పాటు మం దుబాబుల ఆగడాలు ఎక్కువయ్యాయి. వ్యాపా రస్తులలో కొనుగోలుదారులలో 50% మహిళలు ఉన్నారు వారికికనీసవసతులు కల్పించడంలో పాలకవర్గాలు విఫలమయ్యాయి. మలమూత్ర విసర్జనకు త్రాగునీటి వసతిని కల్పించలేకపోయారు. రెండు టాయిలెట్ రూములు కట్టి చేతులు దులు పుకున్నారు. విద్యుత్ లైట్లను కూడా అమర్చుటలో విఫలమయ్యారు. పద్మావతి నగర్ టెలిఫోన్ ఆఫీస్ రోడ్లో వరకు వ్యాపారస్తులు తమ వ్యాపారాలను సాగిస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా ఉన్న సర్పంచ్ హబీబ్ భాష, ఉప సర్పంచ్ జీనత్ షఫీ అక్రమ సంపాదనకే పరిమితమయ్యారు వీరిద్దరికి ప్రభుత్వం చెక్ పవర్ రద్దు చేసింది. గత ఆరు నెలలుగా పంచాయతీ కార్యదర్శి గురు మోహన్ విధులను తన పరిధిలో నిర్వహిస్తున్నారు. కార్యదర్శి మాపై దయవుంచి వచ్చే వారపు సంత రోజున ఇక్కడికి వచ్చి పరిశీలించి మా బాధలను చూచి కంపచెట్లను మట్టిదిబ్బలను తొలగించాలని వ్యాపారస్తులు తమ రైతులు, కొనుగోలుదారులు పత్రికాముఖంగా కోరుతున్నారు.

# మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికై సంపూర్ణ సహకారం

– జిల్లా సైనిక సంక్షేమానికి అధికారి రజాక్ వెల్లడి




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి డివిజన్ మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు అధ్యక్షతన మంగళవారం స్థానిక మదనపల్లి ఎంపిడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశంజరిగింది.మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి రజాక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి రజాక్ మాట్లాడుతూ ఏదేని సమస్యపైన పోరాడాలన్నా అది సరైనదిగా ఉన్నప్పుడు మాత్రమే దానిపై పోరాటం సాగించాలన్నారు.సత్య దూరమైన దానిపై పోరాటం సాగించిన ఫలితం ఉండదని,సక్రమమైన దానిపై పోరాడితే ఫలితం దక్కుతుందన్నారు. మదనపల్లి డివిజన్ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ కలెక్టర్ ఆఫీసులో మాజీ సైనికుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఒక గ్రీవెన్స్ సెల్ నిర్వహించాలని కోరారు.సైనికులు పదవి విరమణ చేసిన అనంతరం వారికి ఇంటి నివాస స్థలము, సాగుభూముల అందించడంతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మేజర్ ఎస్.ఏ.బాషా,వైస్ ప్రెసిడెంట్ లక్ష్మినారాయణ,జనరల్‌సెక్రటరీవెంకటస్వామి,సెక్రటరీ సుబ్బారాయుడు, ట్రెజరర్ ప్రతాప్ రెడ్డి కార్యవర్గ సభ్యులు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# కిడ్నీ,బిపి,డయాబెటిక్ వైద్యశిబిరానికి విశేష స్పందన




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** సత్సంగ్ ఫౌండేషన్ స్వాస్థ్య హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కిడ్నీ మరియు బిపి,డయాబెటిక్ సంబంధించిన సమస్యలకు శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ శిబిరానికి ప్రముఖ డాక్టర్ ప్రియా కాళహస్తి అమెరికా నుండి హాజరయ్యారు.డాక్టర్ బృందం మాట్లాడుతూ చాలామంది ప్రజలు వచ్చి వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవడం జరిగిందన్నారు.వైద్యపరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు.ఈ నెల 24 నుండి (శుక్రవారం) వరకు ఈశిబిరం నిర్వహించబడుతుందనిఅవకాశాన్నినియోజకవర్గప్రజలుసద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. స్వాస్థ్య హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత

**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ :** తాళ్లపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల నిమిత్తం క్వశ్చన్ బ్యాంక్ గైడ్ లను ప్రముఖ న్యాయవాది మరియు బిజెపి రాజంపేట పార్లమెంట్ జిల్లా కార్యదర్శి తోట శ్రీనివాస ధీరజ్ గారు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలోకి విద్యాదానం గొప్పది అని చెబుతూ పదవ తరగతి విద్యార్థులకు మంచి మార్కులు సంపాదించి ట్రిబుల్ ఐటీ లో సీట్ సంపాదించాలని తెలిపారు. దీనికి కావాల్సిన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ తాను అందిస్తారని ఎవరికీ ఏ అవసరం ఉన్నాయి తనకు కాల్ చేయొచ్చని హామీ ఇచ్చారు. తాళ్లపాక జెడ్ పిహెచ్ ఎస్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు..



# పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

### లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన మారెడ్డి లతారెడ్డి




పులివెందుల, మేజర్‌న్యూస్ : పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు లిమారెడ్డి లతా రెడ్డిలి పేర్కొన్నారు. పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన బాధిత లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన చెక్కులను లిమారెడ్డి లతా రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సీఎం చంద్రబాబు చికిత్స కోసం ఆసుపత్రులకు డబ్బు ఖర్చుచేసిన వారికి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా చేయూతనివ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. అధికారంలోకి వచ్చి ఏడూ నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలను తీసుకురావడం చంద్రబాబుకే సాధ్యమైందని లిమారెడ్డి లతా రెడ్డిలి తెలిపారు. కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గండి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న రవాణా శాఖ ఉప కమిషనర్



చక్రాయపేట, మేజర్‌న్యూస్: కడప రవాణా శాఖ ఉప కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి గండి వీరాంజనేయ స్వామినీ దర్శించుకున్నారు ఆయనతో పాటు పులివెందుల వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట ప్రసాద్, ఎన్ఫోర్స్మెంట్ చేకింగ్ ఆఫీసర్ ప్రసాద్ లు కూడా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ అర్చకులు ఓరత్తి రాజా స్వామి, గోపాల్ స్వామి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి బిఎన్‌టి టెక్నికల్ డ్రైవింగ్ స్కూల్ కరస్పాండెంట్ నాగేంద్ర పాల్గొన్నారు.

# సాగుచేసిన ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలి

### తిమ్మాపురంలో పొలం పిలుస్తోంది

ముద్దనూరు, మేజర్‌న్యూస్: పంట సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు కచ్చితంగా చేయించుకోవాలని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండలంలోని కే. తిమ్మాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ముందుగా రైతులతో కలసి గ్రామ సభ ఏర్పాటు చేసి పంట నమోదు తీరు, ఈకేవైసి, పంట సాగు వివరాలు ,పలు పంటల,పంట కోతల గురించి రైతులను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈ కేవైసి పూర్తి చేయించుకోవాలి అని తెలియజేసినట్లు తెలిపారు. అలాగే పంట సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలి అని, వివరించడం జరిగిందన్నారు అనంతరం గ్రామంలో సాగు చేసిన శనగ, ప్రొద్దు తిరుగుడు పంటలను గ్రామ నాయకులు మరియు రైతులతో కలసి పరిశీలించి దిగుబడులు గురించి అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు పంట కోత దశలో ఎంపిక చేసిన పంటల్లో, ఎంపిక చేసిన పొలాల్లో పంట కోత ప్రయోగాలు నిర్వహించి దిగుబడులను అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తామని వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.యస్.కె.సిబ్బంది, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# ప్రమాదం జరిగిన వెంటనే పూర్తి విచారణ జరిపి న్యాయం చేయాలి

### డ్రైవర్ క్లీనర్ల వెల్ఫేర్ అసోసియేషన్



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : లారీ డ్రైవర్లు, క్లీనర్లు పరిస్థితి చాలా దయనీయంగా ఉందని జిల్లా యూనియన్ అధ్యక్షుడు షేక్ బాషా, మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ముడి సరుకులు వ్యవసాయ ఉత్పత్తులను ఒక చోట నుండి మరో చోటుకు తరలించాలంటే లారీ డ్రైవర్లు క్లీనర్లు తప్పనిసరి అన్నారు. చాక చక్యం అనుభవం కలిగిన డ్రైవర్లకు మాత్రమే ప్రభుత్వము పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణత అయిన వారికి మాత్రమే లైసెన్స్ మంజూరు చేస్తుందని అన్నారు. ఎదుటి వారి అజాగ్రత్త వల్ల జరిగిన ప్రమా దాన్ని డ్రైవర్లపై నింద వేయడం సరికాదన్నారు. లైసెన్సు ఆధారంగానే బ్రతికే డ్రైవర్లకు ఉన్న కాస్త ఈ ఆధారం పోతే రోడ్డున పడే దుస్థితి ఉందని తెలిపారు. ఆల్ ఆంధ్ర డ్రైవర్లు క్లీనర్లు వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆనంద్ మాట్లాతూ డ్రైవర్లు ప్రమాదము జరిగింది అన్న తర్వాత తప్పు ఎవరితో విచారణ జరపకుండా ఒకరి మీదనే కేసు మోపుకుండా విచారణ జరిపి శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలమకూరు డ్రైవర్లు చాంద్ భాషా, ఆబిద్‌లు పాల్గొన్నారు.

# రామాపురం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలం లోని ఎగువ రామాపురం గ్రామం లో మంగళ వారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో. పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ జాకీర్ షరీఫ్ మాట్లాడుతూ సజ్జ పంటల యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు తెలియ చేయడం జరిగింది. పంటల సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలను వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు తప్పకుండా పాటించి వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులను పొందేందుకు ప్రతి రైతు ముందడుగు వేయాలని కోరారు. ఇంకా మరికొన్ని రకాలైన కత్తెర పురుగు, శనగ పచ్చ పురుగు మరియు వెర్రి కంకి తెగుళ్ల నివారణ పద్ధతులు తెలియచేయడం జరిగింది. .ఈ కార్యక్రమంలో




గ్రామ వ్యవసాయ సహాయకులు ఎస్ ఫరీద్ మరియు రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గాయపడిన వ్యక్తికి పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆర్థికసాయం



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలం కుంభగిరి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్ వెంకటాపురం ఉప్పుటూరు కాలనీకి చెందిన బాబు బైక్ ప్రమాదంలో గాయపడ్డారు విషయం తెలుసుకున్న అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి మంగళవారం బాబుని పరామర్శించి ఆరోగ్యం గురించి తెలుసుకుని వైద్య చికిత్స కోసం 5000 రూపాయలను ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో జెసిబి సుబ్బా రెడ్డి, పోతిరెడ్డి క్రిష్ణారెడ్డి దేవరాజు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# దూరవిద్యను సద్వినియోగం చేసుకోండి : అశోక్ యాదవ్

కడప, మేజర్‌న్యూస్: నగరంలోని రిమ్స్ రోడ్డు ఇండస్ట్రియల్ ఎస్టేట్లో ఉన్న అశోక్ యాదవ్ దూరవిద్యను ప్రతి ఒక్కరూ విద్య మధ్యలో ఆపిన వారు, ఉద్యోగస్తులు, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు అశోక్ యాదవ్ కోరారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీఓఎస్ఎస్, ఎనఐఓఎస్ ద్వారా కేవలం 7 నెలలలో ఆచార్య నాగార్జున యూని వర్సిటీ ద్వారా రెండు సంవత్సరాల ఇంటర్, డైరెక్ట్ టెన్త్ క్లాస్ పూర్తి చేయవచ్చని చెప్పారు. అలాగే బీకాం, బిఎ, బిఎస్సి, ఎంఎ, ఎం కామ్, ఎంఎస్సీ, ఎం ఎస్ డబ్ల్యూ, ఎంబీఏ, ఎంసీఏ, జర్నలిజం మరిన్ని కోర్సులు ఉన్నాయని పేర్కొన్నారు. టెక్నికల్ డిప్లమా కోర్సులు ఉన్నాయని తెలిపారు. దూర ప్రాంత ఉద్యోగులకు, గృహిణులకు ఆంధ్ర యూనివర్సిటీ ద్వారా ఆన్లైన్ డిగ్రీ/ పీజీ సౌకర్యాలు ఉన్నాయని చెప్పారు. ఆన్లైన్ డిగ్రీలు పూర్తిగా రెగ్యులర్ సర్టిఫికెట్‌తో సమానమని పేర్కొ న్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు, పదోన్నతులకు అర్హత కలిగి ఉంటాయని తెలిపారు. రెగ్యులర్ డిగ్రీ తో సమానం కావున దేశంలో ఉన్న ఎవరైనా



ఈ కోర్సులు పూర్తి చేయవచ్చని చెప్పారు. ఆన్లైన్ విధానం కాబట్టి ఇంటి వద్ద నుంచే పరీక్షలు రాసుకోవచ్చని పేర్కొన్నారు. పరీక్షలు మల్టిపుల్ ఛాయిస్ క్యూస్షన్స్ విధానములో ఉం టాయని తెలిపారు. 100శాతం పాస్ గ్యారెంటీతో మెటీరియల్ అంద జేస్తామని చెప్పారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ఏ సెంటర్‌నైనా ఎంచు కునే అవకాశం ఉందని పేర్కొన్నారు. వివరాలకు 9963095103 కోరారు.

# సిఎంఆర్ ఎఫ్ ద్వారా పేదలకు ఆర్థిక అండ

### బీటెక్ సతీమణి లలితా రెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆర్థికంగా అండగా ఉంటుందని పులివెందుల ఇన్‌ఛార్జ్ బిటెక్ రవి రెడ్డి సతీమణి లతారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లెకు చెందిన పలువురికి మంజూరు సిఎంఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు లతారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పులివెందుల నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు సిఎంఆర్ ఎఫ్ కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయం చేసినట్లు చెప్పారు. సిఎంఆర్ ఎఫ్ కింద ఇచ్చిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు ఆరోగ్యం కోసం ఖర్చు చేసుకోవాలని కోరారు. పార్టీలతో సంబంధం లేకుండా సిఎంఆర్ ఎఫ్ కింద దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారులకు బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సిఎం ద్వారా ఆర్థిక సహాయం చేయిస్తున్నట్లు చెప్పారు. ఈ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో టిడిపి నేతలు రజనీకాంత్ రెడ్డి (సూరి), చక్రాయపేట టీడిపి ఉపాధ్యక్షుడు చంద్ర, ఇడుపులపాయ చెంద్రాయుడుతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఇడుపలపాయ ట్రిపుల్ ఐటి సెక్యూరిటీ గార్డు గుండెపోటుతో మృతి



వేంపల్లి, మేజర్‌న్యూస్: ఇడుపులపాయ ట్రిపుల్ ఐటిలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న టి. వెలమవారి పల్లెకు చెందిన గజ్జెల శ్రీకాంత్ రెడ్డి సోమవారం రాత్రి గుండెపోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న ట్రిపుల్ ఐటి అధికారులు మృతుని కుటుంబాన్ని పరార్శించి అంత్యక్రియలకు ఏజన్సీ తరుపున ఆర్థిక సాయం అందించారు.కుటుంబ పెద్దను కొల్పవడం తో బార్య పిల్లలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.శ్రీకాంత్ రెడ్డి మరణంతో గ్రామం లో విషాదఛాయలు అలుముకున్నాయి.టీడిపి మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి శ్రీకాంత్ రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించి శ్రీకాంత్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని వారికి భరోసా కల్పించారు.

## ఆర్టీసీ బస్టాండ్‌ను ప్రారంభించాలి

### డాక్టర్ తులసి రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: వేంపల్లి ఆర్టీసీ బస్టాండును వెంటనే ప్రారంభించాలని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వేంపల్లి, చక్రాయపేట, వేముల, పెండ్లిమర్రి, వీరపునాయుని పల్లి మండలాలకు వేంపల్లి కూడలిగా ఉందన్నారు. వేంపల్లి బస్టాండు నిరంతరం ప్రయాణికులతో రద్దీగా ఉంటుందని 2 కోట్ల 30 లక్షల రూపాయల ఖర్చుతో ఆర్టీసీ బస్టాండ్ సర్వాంగ సుందరంగా తయారయిందన్నారు. పూర్తయి మూడు నెలలు కావస్తున్నా నేటికీ ప్రారంభోత్సవానికి నోచుకోలేదన్నారు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీనిని వెంటనే ప్రారంభించి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తులసి రెడ్డి మంగళవారం బస్టాండును పరిశీలించారు ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,రమణ,నాగరాజు వున్నారు.

# కడప జిల్లా బిజెపి నూతన రథసారథిగా వెంకటసుబ్బారెడ్డి నియమాకం





కడప సిటీ, మేజర్‌న్యూస్ : కడప నగరంలో స్థానిక ఐఎంఏ హాలు నందు కడప జిల్లా రిటర్నింగ్ అధికారిగా శాంతారెడ్డి, రాష్ట్ర ఎన్నికల పరిశీలికులు గుడిస దేవానంద్, ముఖ్యఅతిథిగా జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సమక్షంలో కడప జిల్లా బిజెపి నూతన రథసారధిగా వెంకటసుబ్బారెడ్డిని నియమాకం చేశారు. ఈ సందర్భంగా కడప జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క మండల పరిధి నుంచి పట్టణ పరిధి వరకు భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా సభ్యత్వలను పెంచే దిశగా అందరిని కలుపుకొని పార్టీలోని పెద్దల సలహా సహకారాలతో పార్టీని ముందుకు తీసుకెళ్తానన్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన జమ్మలమడుగు ఎమ్మె ల్యే ఆదినారాయణ రెడ్డి, మాజీ కడప జిల్లా బిజెపి అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డికి నాకు సహకరించిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లా బిజెపి అధ్యక్షుడిగా వెంకటసుబ్బారెడ్డి నియమాకమైనందున శుభాకాంక్షలు తెలియజే శారు. పార్టీ బలోపేతానికి సభ్యత్వలను పెంచే దిశగా అడుగులు వేయాలని అంద రికీ అందుబాటులో ఉండి కలుపుకోనీ పోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కార్యకర్తలు ప్రముఖులు పాల్గొన్నారు.

## బంగారు జెస్సీకి అభినందనల వెల్లువ




బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ జంప్ రోప్ క్రీడల్లో బంగారు పతకం సాధించి స్వగ్రామం కు చేరిన స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని జెస్సికి అభినందన వెల్లువలు వెల్లువెత్తాయి. నంద్యాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జంప్ రోప్ పోటీల్లో విజయం సాధించి మహారాష్ట్రలోని నాందేడ్‌లో జరిగిన అండర్ 14 జాతీయ జంప్ రోప్ సైక్లింగ్ విభాగంలో వివిధ దేశాలతో తలపడి విజయ పతాకం ఎగురవేసి బంగారు పతకాన్ని సాధించింది తదుపరి ఇండో–నేషియా జంప్ రోప్ చాంపియన్ షిప్ 2025 క్రీడలకు ఎంపికైంది ఇలా గ్రామీణ ప్రాంతం నుండి జాతీయ స్థాయి క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించినందుకుగాను గోవిందమాంబ బాలికల పాఠశాల పాఠశాల 9వ తరగతి విద్యార్థి సీనియర్ తెలుగు అధ్యాపకులు లెక్కల కొండారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ఎన్.నిర్మలాదేవి సహచర అధ్యాపకులతో కలిసి ఐదు రోడ్ల కూడలి నుండి జెస్సితో కలిసి ర్యాలీగా తమ పాఠశాలకు చేరుకొని ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మొదటగా స్థానిక పోలీస్ శాఖ వారు ఏఎస్ఐ గుర్రప్ప యాదవ్ తమ సిబ్బందితో కలిసి శాలవతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థి జాతీయస్థాయి క్రీడల్లో బంగారు పతకం సాధించడం పాఠశాలకు గర్వకారణమని తెలియజేశారు సీనియర్ తెలుగు అధ్యాపకులు లెక్కల కొండారెడ్డి మాట్లాడుతూ మన పాఠశాల విద్యార్థులంతా కూడా గర్వించదగ్గ విషయమని జెస్సి బంగారు పతకం సాధించడం కేవలం పాఠశాలకే కాకుండా జిల్లాకు గర్వకారణమని ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు ఎస్ఆర్ శ్రీనివాసులురెడ్డి, మండల నాయకులు సాంబశివారెడ్డి పూజ శివ విచ్చేశారు. ఈ సందర్బంగా తెదేపా మండల అధ్యక్షుడు సుబ్బారెడ్డి మాట్లాడుతూ క్రీడాకారిణి అన్ని విధములుగా అండగా ఉంటామని ఎంఎల్ఏ పుట్టా సుధాకర్ దృష్టికి విషయం తీసుకువెళ్లి సహకారం అందిస్తామని తెలిపారు, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎస్ఆర్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో నివసించే జెస్సి ఇంతటి విజయాన్ని సాధించినందుకు గాను ముందుగా ఆమెను శాలువతో పూలమాలతో సత్కరించి అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొనేందుకు తన వంతు సహకారంగా రూ.20 వేల నగదును ఆమెకు అందజేశారు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు సాంబశివారెడ్డి తన వంతుగా క్రీడాకారిని జెస్సీని ప్రోత్సహిస్తూ 5వేల రూపాయల నగదును జెస్సికి అందజేశారు ఇంతటి విజయం సాధించిన క్రీడాకారిణి జెస్సి విజయానికి కారణమైన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు పుష్పలత ను పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి పుల్లయ్య,పాఠశాల ఉపాధ్యాయులు బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరి దైవ దర్శనంకు విచ్చేసిన ఏమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



పులివెందుల రురల్, మేజర్‌న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం ఆమడగూరు పట్టణంలో ప్రాచిన, పురాతన శ్రీ చౌడేశ్వరి దేవి దేవస్థానం ఆమడగూరు భక్తుల పాలిట కొంగు బంగారంలా కొలిచే లిచౌడేశ్వరి దేవిలి దైవ దర్శనానికి లిఏమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులతోలి కలిసి దర్శించుకున్నారు, అనంతరం ఆలయం విశిష్టత, అభివృద్ధి గురించి తెలుసుకున్నారు. అమ్మ వారిని దర్శికోవడం అదృష్టమని కొనియాడారు. ఆలయ అభివృద్ధి కి తనవంతు సహాయ సహకారలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీ.యన్.యస్. యఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులు నాయుడు, మాజీ జడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, మాజీ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీనరసు రెడ్డి,తెదేపా నాయకులు మధుసూదన్ రెడ్డి, ఆనంద్, దస్తగిరి,తదితరులు పాల్గొన్నారు.

## దోమల నియంత్రణ మనందరి భాధ్యత

### సబ్ యూనిట్ అధికారి:సిద్దయ్య



వేముల, మేజర్‌న్యూస్ : వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొండ్రెడ్డిపల్లె లో ఇంటింటా ఫివర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో అబేట్ పిచికారి చేసి, ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతలు సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ కు అందజేయాలని, ప్రతి శుక్రవారం తప్పని సరిగా డ్రైడే పాటించాలని, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు ఎవ్వరికైనా జ్వరం వచ్చినట్లు అయితే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రక్త పరీక్షలు చేయించాకోవాలని సిద్దయ్య అన్నారు. సి.హెచ్.ఓ రెడ్డెమ్మ మాట్లాడుతూ నీటి తోట్లు, నీటి డ్రమ్ములు పై మూతలు ఉంచాలని, దోమకాటు కు గురి కాకుండా దోమ తెరలు వాడాలని, దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వస్తాయి కాబట్టి జాగ్రత్తలు పాటించాలి అని రెడ్డెమ్మ అన్నారు.ఈ కార్యకమములో సూపర్ వైజర్ లు విజయలక్ష్మి, రమేష్ యం.ఎల్.హెచ్.పి. సి.హెచ్.ఓ. విజయ భారతి ఆరోగ్య కార్యకర్తలు శ్రీనివాస రావు, సువార్త, మధుర ఆశాకార్యకర్త సరస్వతమ్మ పాల్గొన్నారు.

## వేరుశెనగ ఆకు మచ్చ తెగులుపై అవగాహన



చక్రాయపేట మేజర్‌న్యూస్ : మండల వ్యవసాయ అధికారులు కె.రాజు పల్లెలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో వేరుశెనగ సాగు చేస్తున్న రైతుల పంట పొలాలను పరిశీలించారు. వేరు శెనగ పంటలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా తిక్క ఆకు మచ్చ తెగులు సమస్య అధికంగా ఉందన్నారు. రైతులు తమ తమ పంట పొలాలను పరిశీలించి, తిక్క ఆకు మచ్చ తెగులు సమస్య ఉన్నట్లు తేలితే వారు తెలిపిన తెగుళ్ల మందులు వాడి పంట ను కాపాడుకొనవచ్చన్నారు 1.కె6 రకానికి ఈ సమస్య అధికంగా ఉంటుందనీ భవిష్యత్ లో కె6 కాకుండా టిసిజిఎస్ –1694, నిత్య హరిత, లేపాక్షి వంటి సాగు రకాలు సాగు చేసుకోవాలని సూచించారు. ఆకుమచ్చ మొదటి దశలో ఉంటే లిసాఫ్లి (కార్బెండేజింంమ్యాంకో జెబ్) 1 గ్రాం. లీటరు కలిపి పిచికారి చేసుకోవాలని అన్నారు. సమస్య తీవ్రత అధికంగా ఉంటే, హెక్సాకొనజోల్ 2 మీ.లీ లేదా టెబుకొనజోల్ 2 మీ.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నవంత్ బాబు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతు సేవ కేంద్ర సహాయకులు ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

# పైప్ లైన్ లికేజి, పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలి



వేంపల్లి, మేజర్‌న్యూస్: వేంపల్లిలో పడకేసిన పారిశుధ్య సమస్యలను వెంటనే పరిష్కరించాలని సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు గ్రామ పంచాయతీ ఈఓ ను ఆదేశించారు.అనంతరం ఆయన పట్టణం లోని శ్రీరామ్ నగర్,పుల్లయ్య తోట లో పర్యటించారు.కొన్ని ప్రాంతాల్లో త్రాగునీటి ఎద్దడి నెలకొంది అని కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు సర్పంచ్ ను కోరారు.వెంటనే స్పందించి కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేయాలని ఈఓ సుబ్బారెడ్డి కి సూచించారు. అలాగే పుల్లయ్యతోట లో గ్రామ పంచాయతి సిబ్బంది వెళ్లి చెత్త లేకుండా చూడాలని అన్నారు.ఆయన వెంట వార్డు మెంబర్ సునీల్,వైసిపి నాయకులు శీను,దివాకర్ రెడ్డిలు ఉన్నారు.

# ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



ఖాజీపేట,మేజర్‌న్యూస్: ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగ పరచుకోవాలనీ ఖాజీపేట మండల పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ మురళి, పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్ర పశుపోషకులను రైతులను కోరారు. మంగళవారం ఖాజీపేట పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ మురళి ఆధ్వర్యంలో చెన్నముక్క పల్లి తుడుముల దిన్నె గ్రామాల యందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్ర పశు పోషకులకు నూతన యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. రైతులు సకాలంలో తమ పశువులకి టీకాలు వేయించుకోవాలని సూచించారు. గేదెలు ఆవులు పాలు పిండే ముందుగా పొదుగుని శుభ్రమైన నీటితో కడిగి తద్వారా పొదుపు వాపు వ్యాధి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే పశువుల పాకను నిత్యం శుభ్రంగా ఉంచుకోవాలని పశుపోషకులకు సూచించారు. శిబిరంలో పశు వైద్య సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుంచి ఆధార్ మొబైల్ కేంద్రాలు

## ఎంపీడీవో జ్యోతి

కమలాపురం మేజర్ న్యూస్ : కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని 1వ సచివాలయం, టి.చదిపిరాళ్ల సచివాలయాల్లో ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు ఆధార్ మొబైల్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ జ్యోతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చదిపిరాళ్ల ఆధార్ మొబైల్ కేంద్రంలో పెద్దచెప్పలి డిజిటల్ అసిస్టెంట్ మునిక్రిష్ణ, చదిపిరాళ్ల కేంద్రంలో మధు సూధన్ రావు ఆధార్ సేవలు అందిస్తారని, వారికి ఎంఎస్కేలు సహాయకులుగా నియమించామన్నారు. వారు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఆధార్ సేవలు అందించాలని ఆమె తెలిపారు. ఈ మొబైల్ ఆధార్ కేంద్రాల్లో 0–5 సం. పిల్లలకు ఆధార్ అప్డేట్ చేయడంతో పాటు ఆధార్ కార్డులో చిరునామా, ఫోటో మార్పు, ఆధార్కు ఫోన్ నెంబర్ లింక్, వేలి ముద్రలు అప్డేట్ చేయుట తదితర సేవలు అందిస్తామని ఆమె అందులో పేర్కొన్నారు. విద్యార్థులతో పాటు అన్ని వయస్సుల వారు ఈ ఆధార్ మొబైల్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె అందులో పేర్కొన్నారు.

# రాచయ్యపేటలో లేగ దూడల కార్యక్రమం మహోత్సవం



గోపవరం, మేజర్‌న్యూస్: గోపవరం మండల పరిధిలోని రాచయ్యపేట గ్రామంలో గురువారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆంధ్రప్రదేశ్ప శు సంవర్ధక శాఖ,ఆంధ్ర ప్రదేశ్ పశుగణాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో జాతీయ కృత్రిమ గర్భదారణ ద్వారా పుట్టిన లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో 42 కృత్రిమ గర్భదారణ ద్వారా పుట్టిన దూడలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో దూడలను పరిశీలించి ఆరోగ్యవంతంగా ఉండే దూడల యజమానులకు బహుమతులు అందజేశారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిగతా రైతులకు కూడా బహుమతులతో ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శారదమ్మ జిల్లా పశు సంవర్ధక అధికారి ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువులలో ఎదకు రావడానికి, ఎద లక్షణాలు వాటి ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం డాక్టర్ రమణయ్య ఉప సంచాలకులు మట్లాడుతూ లింగ నిర్ధారిత వీర్యం వల్ల ఉపయోగాలు వాటినీ విరివిగా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సహాయ సంచాలకులు, డాక్టర్ నాగభూషణం మాట్లాడుతూ పశువులలో మేలైన యాజమాన్య పద్ధతులు, ఎడాడికి ఒక దూడ ప్రాముఖ్యతను వివరించారు.కడప డియల్‌డిఏ డా॥ శివ రామిరెడ్డి, మాట్లాడుతూ ప్రభుత్వం 1350 రూపాయలు ధర నిర్ణయించి లింగ నిర్ధరిత వీర్యం ప్రవేశపెట్టారు. సబ్సిడి రూ. 850 రైతు 500 చెలిస్తే లింగ నిర్ధారిత వీర్యం అందిస్తోంది. వాటి ప్రాముఖ్యతను రైతు సోదరులు ఉపయోగించుకోలన్నారు డా॥ కృష్ణ వేణి మాట్లాడుతూ లేగ దూడల సంరక్షణ, దూడల యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. డా॥ శిరీష మాట్లాడుతూ పశువులలో వచ్చే గర్భకోశవ్యాదులు, దూడల పెంపకం లింగనిర్ధారణ వీర్యం వల్ల లాభాలను వివరించారు, డా॥ శరత్ మాట్లాడుతు లింగ నిర్ధారిత వీర్యం యొక్క లాబాలను గూర్చి వివరించారు డాక్టర్ నరసింహారెడ్డి మాట్లాడుతు పశువులలో వచ్చే వ్యాదులు నివారణ చేర్యాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొనారు.

# గండి క్షేత్రానికి తిరిగి స్వాగత ద్వారములు నిర్మించాలి

## పులివెందుల రెవెన్యూ, రోడ్లు భవనాలశాఖకు వినతి పత్రం



చక్రాయపేట మేజర్ న్యూస్:వేంపల్లి నాలుగు రోడ్ల కూడలి లో పులివెందుల కు చెందిన గువ్వల గంగాధర్ 2007 లో స్వాగత ద్వారాలను ను కట్టించారు. వాటిని అప్పటి కడప పార్లమెంటు సభ్యులు దివంగత నేత వైయస్ వివేకానంద రెడ్డి ప్రారంబించారు ఉన్నఫలంగా వేంపల్లి లో జరుగుతున్న రోడ్డు వెడల్పు లో భాగంగా ద్వారాలను అర్ధాంతరంగా తొలగించారు వాటికి సంబంధించి ఇప్పటివరకు నష్టపరిహారం గండిక్షేత్రానికి ఇవ్వలేదు. కూల్చి వేసే సమయం లో కనీసం ఆలయ సిబ్బందికి ముందస్తు సమాచారం ఇవ్వకుండా నే కూల్చివేశారు.వాటికి వాటికి సంబంధించి తిరిగి రెండు ద్వారములు నిర్మించాలని పులివెందుల రెవెన్యూ డివిజన్ అధికారికి మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రోడ్లు భవనాలు శాఖకు గండి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్య వినతి పత్రం అందజేశారు.అధికారులు సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి,మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి ఆలయ అధికారులు అధికారులను కలశారు.

# చియ్యపాడులో పొలం పిలుస్తుంది కార్యక్రమం



చాపాడు, మేజర్‌న్యూస్: పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం చాపాడు మండల పరిధిలోని పెద్ద చియ్యపాడు మరియు బసిరెడ్డిపల్లె గ్రామాలలో వ్యవసాయ సహాయక సంచాలకులు ఎం. కృష్ణమూర్తి మరియు మండల వ్యవసాయ అధికారి ఈ.మ్యాగీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయక సంచాలకులు కృష్ణమూర్తి మాట్లాడుతూ వరి పంటలో కాలిబాటలు తీయాలని,ఎరువులు అవసరం మేరకు వాడుకోవాలని, కాండము తొలుచు పురుగు, ఆకుముడత పురుగుల నివారణల గురించి వివరించడం జరిగింది. అలాగే రైతు సేవా కేంద్రంలో అందే సేవల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చియ్యపాడు వ్యవసాయ సహాయకుడు ఎం. రాము, రైతులు పాల్గొన్నారు.

# మృతదేహానికి పాలకొండు రాజశేఖర్ రెడ్డి నివాళి



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలం కొండూరు గ్రామానికి చెందిన యద్దల ఓబుల్ రెడ్డి (70) అనారోగ్యం కారణంగా మంగళవారం మృతి చెందారు విషయం తెలుసుకున్న అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆయన స్వగృహానికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలన్నారు ఈ కార్యక్రమంలో అట్లూరు మండల ఎంపీపీ ఇన్చార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య రెడ్డి, జెసిబి సుబ్బారెడ్డి, పోతిరెడ్డి క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాలువ స్థితిగతులు పరిశీలన

## మైలవరం కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ జయరామిరెడ్డి



రాజుపాళెం, మేజర్‌న్యూస్ : మైలవరం కాలువ పరిధిలోని వెలవలి గోపవరం బ్రాంచి కాలువల స్థితిగతులను కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ బూతురు వెంకట జయరామిరెడ్డి ప్రొద్దుటూరు సబ్ డివిజన్ డి ఈ మద్దిలేటి ఏ.ఈ లలిత మంగళవారం పరిశీలించారు ఈ కాలువ పరిధిలో ఉన్న కల్వ ర్టులు రోడ్లు స్లూయిస్‌లను పరిశీలించారు రెండు చోట్ల కల్వర్టుల మరమ్మతులకు ప్రతిపాదనలను పంపిస్తామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించి కాలువలు అభివృద్ధి పరుస్తామని మైలవరం కాలువ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ తెలిపారు వెలవలి బ్రాంచ్ కెనాల్ చివరి ఆయకట్టు నుండి అర్కటవేముల– ప్రొద్దుటూరు ఆర్ అండ్ బిరోడ్డు వరకు మైలవరం కాలువ రోడ్డును అభివృద్ధి పరచాలని చైర్మన్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ మైలవరం కాలువ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ బూతురు వెంకట కృష్ణారెడ్డి రైతులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి మాత మాలాధారణ దీక్ష చేపట్టిన ఆర్యవైశ్యులు..!



బద్వేల్ మేజర్ న్యూస్. బద్వేల్ పట్టణంలోని శ్రీ శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానము నందు సోమవారం పలువురు ఆర్యవైశ్యులు అమ్మవారి దీక్ష మాలధారణను వేసుకొని దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్యక్షుడు కేవీ సుబ్బారావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఆరాధ్య దైవమైన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి ఆత్మార్పణ సందర్భంగా పట్టణంలోని పలువుర్యు ఆర్య వైశ్యలు మహిళలు అమ్మవారి దీక్ష సందర్భంగా అమ్మవారి మాలాధారణ వేసుకుని నియమనిస్తలతో మండల దీక్ష కార్యక్రమాలు నిర్వహించడం ప్రతిదినము అమ్మవారి నామస్మరణతో పూజారి కార్యక్రమాలు చేయడం పట్ల ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆనందోత్సవాల నడుమ పాడిపంటలతో సస్యశ్యామలంగా అంతేకాకుండా అమ్మవారి దీక్ష చేపట్టడం వల్ల వారి కుటుంబంలో ఇలాంటి సమస్యలు లేకుండా అమ్మవారి ఆశీస్సులతో అభివృద్ధి చెందుతారని ఆయన అనంతరం మాలాధారణ వేసిన వాసవి మాత భక్తులకు ఆయన ఆలయ అర్చకులతో ప్రత్యేక పూజలు పూజా అధికారి కార్యక్రమాలు చేయించారు . తీర్థప్రసాదాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు సిద్దయ్య వాసవి క్ల బ్ మహిళా అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ మౌనిక స్టూడియో అధినేత చంద్ర మోహన్ గూడూరు ఓబయ్య తదితర వాసవి భక్తులు పాల్గొన్నారు

## కుష్టు వ్యాధి నిర్మూలన పై విద్యార్థులకు అవగాహన



వేంపల్లె, మేజర్ న్యూస్:కుష్టు వ్యాధి నిర్మూలన పై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ ఉన్నిసా బేగం తెలిపారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన సర్వేలో భాగంగా ఆంధ్రప్రదేశ్ మైనార్టీ బాలికల హైస్కూల్ నందు విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టి వ్యాధి మైకో బ్యాక్టీరియం లేప్రే అను బ్యాక్టీరియా వలన వ్యాధి సంక్రమిస్తుందని తెలిపారు. అంతేకాకుండా ఈ క్రిములు తుమ్మడం వలన దగ్గడం వలన వ్యాప్తి చెందుతుందని అన్నారు. వ్యాధి లక్షణాలు కనిపించుటకు మూడు నుండి ఐదు సంవత్సరాలు పట్టవచ్చునని తెలిపారు. శరీరముపై స్పర్శ లేని మచ్చలు, చర్మము రంగు మారిన మచ్చలు, కళ్ళు పూర్తిగా మూసుకోలేకపోవడం, చెవి తమ్మెలు మందముగా మారిపోవడం, చెవితమ్ములపై బుడిపెలు ఉండడం, తదితర లక్షణాలు ఏవైనా ఉంటే వెంటనే పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు ప్రతి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ టి. సుగుణమ్మ, స్టాఫ్ నర్సులు అరుణ, సిహెచ్ఓ రమాదేవి, ఏఎన్ఎం నాగ స్వర్ణలత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలను ఉపయోగించుకోండి

### ఏడిఏ ఉత్తన్న




కమలాపురం, మేజర్న్యూస్: పశు వైద్య శిబిరాలను ప్రతి రైతు ఉపయోగించుకోవాలని కడప డివిజన్ సహాయ సంచాలకులు రమణయ్య కమలాపురం ఏడిఏ ఉత్తన్న తెలిపారు మంగళవారం మండల పరిధిలోని సముద్రం పల్లెలో నిర్వహించిన పశువైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమలాపురం డివిజన్ పరిధిలోని పశు వైద్యశాల పరిధిలో మంగళవారం నుండి 31వరకు నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు అందులో భాగంగా కమలాపురం మండలం పందిళ్ళ పల్లె పెద్ద చెప్పలి పశు వైద్యశాల పరిధిలోని గ్రామాల నందు పశు ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ శిబిరాలలో ఈ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలలో పశువైద్యులచే ఉచిత వైద్యం, తోపాటు తేలికపాటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారన్నారు , ఎదకు రాని మరియు చూలు కట్టని పశువుల గర్భకోశ వ్యాధుల కు పరీక్షలు ఇస్తారన్నారు , పశువులకు, దూడలకు మరియు సన్న జీవాలకు నట్టల మందు ఉచితంగా పంపిణీ చేస్తారన్నారు . గొర్రెలకు ఉచితంగా బొబ్బ వ్యాధి నివారణ టీకాలు అందించడం జరుగుతుందని వారు తెలిపారు. పశు పోషకులకు శాస్త్రీయ పశు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. పందిళ్ళపల్లి నందు జరిగిన నిర్వహించిన పశు వైద్య శిబిరం నందు 20 పశువులకు సాధారణ చికిత్సలు, 5 గర్భకోశ వ్యాధుల చికిత్సలు, 60 పశువులకు నట్టల నివారణ మందు, 198 గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందును అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డాక్టర్ మల్లికార్జున రెడ్డి, సచివాలయ ఏ ఎస్ ఏ లు, సుబ్బలక్ష్మి ,శిరీష, శివజ్యోతి, ఆఫీస్ సబార్డినేట్ పవనకుమారి మరియు రైతులు పాల్గొనడం జరిగినది.

## చంద్రబాబు కృషితోనే ఉక్కుకు ఆర్థిక భరోసా

### జిల్లా టీడీపీ మైనారిటీ అధ్యక్షులు షేక్ ఖాదర్ భాష



కమలాపురం, మేజర్న్యూస్ : ఉత్తరాంధ్రకేగాక యావత్తు ఆంధ్ర రాష్ట్రానికి మణిహారం విశాఖ కర్మాగారం వేలాది మంది తెలుగోళ్ళు కలిసి వీరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ పునర్జీవింపజేయడానికి ఎన్డీయే ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందనీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ బాషా అన్నారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో జిల్లా టిడిపి మైనారిటీ అధ్యక్షుడు షేక్ ఖాదర్భాష మాటాడుతూ నాపై వున్నా కేసుల నుంచి నాకు విముక్తి కల్పించండి, కావాలంటే మా రాష్ట్రాన్ని తాకట్టు పెడతానని సీఎంగా జగన్ రెడ్డి గతంలో ఢిల్లీ వెళ్ళేవాడు. కాని నేడు అందుకు భిన్నంగా రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా సీఎం చంద్రబాబు హస్తినాకు వెళ్లి వస్తున్నారు, విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం చెయ్యాలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలి జగన్ రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారనీ అన్నారు, ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణముగా అప్పుల్లో కూరుకుపోయింది. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు, నేడు స్టీల్ ప్లాంట్ను సంక్షోభం నుండి ఆదుకునేందుకు చంద్రబాబు కృషి ఫలితముగా రూ 11,440 కోట్ల సాయాన్ని కేంద్రం ప్రకటించడం అభినందనీయం అన్నారు, 1994లో నష్టాల పేరుతో బీఐఎఫ్ఆర్ ప్రమాదం ఏర్పడితే దాన్ని అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి పునర్వ్యవస్థీకరణ జరపకుండా ప్లాంట్లను అమ్మడానికి ప్రయత్నించింది అందుకు ఎర్రన్నాయుడు నేతృత్వములో టీడీపీ ఎంపీలు పోరాటంతో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు, 1998లో నాటి ప్రధాని వాజ్ పేయ్ మాట్లాడి రూ. 1,650 కోట్లు తీసుకువచ్చి విశాఖ ఉక్కును పరిరక్షించారు. కేంద్ర ప్రభుత్వమిచ్చిన రుణాన్ని ఈక్విటీగా మార్చాలని, రుణంపై వడ్డీని మాఫీ చేసి బీఐఎఫ్ఆర్కు వెళ్లకుండా తప్పించాలని టీడీపీ ఎంపీలు కోరడముతో నాటి ఉక్కుశాఖమంత్రి నవీన్ పట్నాయక్ రూ. 1,333 కోట్ల రుణాన్ని ఈక్విటీగా మార్చడముతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ సమగ్రాభివృద్ధి కో సం కన్సల్టెంట్ను కూడా ఏర్పాటు చేసారనీ తెలిపారు, ఉక్కు కర్మగారానికి రికార్డు స్థాయిలో లాభాలు వచ్చేలా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చెయ్యడం జరిగిందని 2002లో అప్పటి ప్రభు త్వం స్పష్టంగా పేర్కొనడం జరిగిందన్నారు, అప్పుడు నష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది నేడు తీవ్ర ఆర్థిక సంశోభంలో నుంచి స్టీల్ ప్లాంటును గట్టెంకించింది చంద్రబాబు కానీ తప్పుడు కూతలతో వైసీపీ ఎంత దృష్ప్రచారం చేసిన వారి మాటలను వినే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు, ఈ కార్యక్రంలో మండల అధ్యక్షులు శిరిగిరెడ్డి రాఘవరెడ్డి, హాస్పిటల్ మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, గంగవరం ప్రసాదరెడ్డి, కృష్ణారెడ్డి, మండల రైతుఅధ్యక్షులు రవీం ద్రారెడ్డి పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలు పోయిన పట్టించ్చుకోరా



చాపాడు మేజర్ న్యూస్ చాపాడు మండలం సోమాపురం గ్రామ పరిధిలో గత ఆరు నెలల నుండి గ్రీన్ ఫీల్డ్ హైవే వాళ్ళు రోడ్డు పనులు నిర్వహిస్తున్నారు, ఈ క్రమంలో భాగంగా సోమాపురం గ్రామము మీద గ్రీన్ ఫీల్డ్ హైవే వారు నిర్వహిస్తున్న క్యాంపస్ కు భారీ వాహనములు ప్రయాణిస్తున్నవి. సోమాపురం గ్రామ ప్రజలు చాలాసార్లు రోడ్డు విషయములోను, గ్రామ ప్రజల భద్రత విషయంలోనూ ఎన్నోసార్లు అధికారులకు తెలియజేపిన కూడా పట్టించుకోకపోవడం కాకుండా నిర్లక్ష్యధానులతో వదిలేస్తున్నారు, అదేవిధంగా మంగళవారం రాత్రి భారీ కంటైనర్లు సోమాపురం గ్రామం మీద క్యాంపస్కు వెళ్ళు సమయంలో వాహనం యొక్క భాగము విద్యుత్ వైర్లకు తగలడంతో అక్కడ నడుచుకుంటూ వెళుతున్న పాత చార్ల మీద ఒకసారి గా పడడంతో వారు భయభ్రాంతులై పరుగులు పెట్టడంతో పెద్ద ప్రమాదము తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు. కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి సోమాపురం గ్రామం మీద కాకుండా వేరే మార్గం ద్వారా భారీ వాహనములు మళ్లించే ప్రయత్నం చేయాలని కోరుకుంటున్నారు. అలాగే మా ప్రాణాలు పోయినా కూడా అధికారులు పట్టించుకోరా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున అధికారులు స్పందించి భారీ వాహనములు ఆ రోడ్డుపైన వెళ్లకుండా దారి మళ్ళించవలసిందిగా కోరుచున్నారు.

## వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడిగా సీఎం భాష



పోరుమామిళ్ల, మేజర్న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్రెడ్డి ఆదేశాల ప్రకారం కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో పోరుమామిళ్ల వైయస్సార్సీపి మండల అధ్యక్షుడిగా మూడోసారి సీఎం భాషను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మాట్లాడుతూ ఏ కార్యకర్తకు ఏ సమయంలోనైనా ఇబ్బంది కలిగినను వెన్నంటే ఉంటానన్నారు. అనంతరం మండల అధ్యక్షుడు సీఎం భాష మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్క కార్యకర్తను కలుపుకొని పార్టీ కొరకు శాయశక్తుల కృషి చేస్తానన్నారు. అలాగే నాపై నమ్మకం ఉంచి నాకు బాధ్యతలు అప్పగించిన వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా, నియోజకవర్గ యువ నాయకులు ఆదిత్యరెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తరవిప్రకాశ్ రెడ్డి, జిల్లా విభాగ ప్రచార కార్యదర్శి రాజీవ్ భాషా, జిల్లా ఆర్గనై జింగ్ సెక్రటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, చిత్త గిరి ప్రణీత్ రెడ్డి, చపాతి సాయి నారాయణరెడ్డి, ఎంపీటీసీలు మాజీ సర్పంచులు వార్డు మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువుల లారీ పోలీసులకు అప్పగింత



**సుండుపల్లి మేజర్ న్యూస్:** ఎటువంటి అనుమతులు లేకుండా భారీ లారీలో బంధించి తరలిస్తున్న పశువులను ఇద్దరు యువకులు పోలీసులకు అప్పగించారు. మంగళ వారం మధ్యాహ్నం మండల కేంద్రమైన సుండు పల్లె లో భారీ లారీ వెళుతుండగా గమనించినమాలేపాటి సురేష్ నాయుడు, మస్తాన్ బాబు లు అనుమానంతో ఆపి ప్రశ్నించగా వాహనంలో వున్న వారు నిర్లక్ష్య సమాధానం ఇవ్వడంతో వారు వాహనాన్ని పోలీసులకు అప్పగించారు. వెంటనే ఎస్ ఐ శ్రీనివాసులు పోలీసులు వాహనాన్ని తనిఖీ చేయగా దానిలో పశువులు బంధించబడి వున్నట్లు గుర్తించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పలువురు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. పోలీసులు లారీలో బంధించబడి వున్న పశువులను స్థానికులతో కలిసి వాహనం నుంచి వాటిని విడిపించి పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో వున్న చెట్ల నీడకు చేర్చారు. ఈ సంఘటనపై వున్నతాది కరుల సూచనల మేరకు కేసు నమోదు చేస్తామని ఎస్ ఐ శ్రీనివాసులు తెలిపారు

## భూతగాద విషయంలో ఘర్షణ

**లక్కిరెడ్డిపల్లె మేజర్ న్యూస్:** లక్కిరెడ్డిపల్లె తాశిల్దార్ కార్యాలయం ఎదుట భూతగాద విషయంలో మంగళవారం ఘర్షణ చోటుచేసుకుందని ఈ విషయంలో ఇరువురుపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ రవీంద్రబాబు తెలిపారు. పోలీల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తెనుగు ఉద్దిరేవుల పంచాయతీలోని రెడ్డివారిపల్లెకు చెందిన వారు భూతగాద విషయంలో అదే గ్రామానికి చెందిన వివేకానందరెడ్డి కుటుంభ సభ్యులు, బాబుల్రెడ్డి కుట మంభ సభ్యలు తాశిల్దార్ కార్యాలయం ఎదుట కర్రలతో గొడవపడ్డారు. హుటాహుటి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరువురుని చెదరకొట్టామని,అయి అంతే భహిరంగ ప్రదేశంలో కార్యాలయం ఎదుట గొడవపడి ప్రజలను ఇబ్బందులకు గురుచేశారు. దీంతో ఇరువురిపై కేసు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపార

## పశువులకు నట్టల నివారణ మందులు

**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** రాజంపేట మండలం పోలీ మదన గోపాలపురం గ్రామపంచాయతీలో పశువులకు నట్టల నివారణ మందులు తాపించడం జరిగిందని రాజంపేట పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ వై విజయభాస్కరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 21వ తేదీ నుంచి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశు ఆరోగ్య శిబిరాలలో భాగంగా మదన గోపాలపురం గ్రామపంచాయతీలో గొర్రెలు, మేకలకు దాదాపు 2020 నట్టల నివారణ మందులు తాపించడం జరిగిందన్నారు.

## క్లౌడ్ కంప్యూటింగ్‌పై ఆదిత్యలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

- ఆరు రోజులపాటు కొనసాగనున్న కార్యక్రమం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్,ఏఐసీటీఈ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ అకాడమీ (ఏటిఏఎల్),న్యూఢిల్లీ సహకారంతో ఏడబ్ల్యూ ఎస్ క్లౌడ్ కంప్యూటింగ్ - టూల్స్ అండ్ సర్వీసెస్‌పై ఆరురోజుల వర్చువల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహించింది. క్లౌడ్ కంప్యూటింగ్ యొక్క అభివృద్ధి చెందుతున్న ప్రాంతంపై జ్ఞానంతో ఫ్యాకల్టీ సభ్యులు రీసెర్చ్ స్కాలర్లను సన్నద్ధం చేయడం ఈ కార్యక్రమ లక్ష్యం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఉత్తరప్రదేశ్,గుజరాత్,మహారాష్ట్ర,పశ్చిమ బెంగాల్, హర్యానా,బీహార్,ఢిల్లీ ,మధ్యప్రదేశ్,ఒడిశా మరియు ఛత్తీస్‌గఢ్ సహా వివిధ రాష్ట్రాల నుండి 300 మందికి పైగా అధ్యాపకులు ఈ కార్యక్రమానికి హాజర య్యారు. రిసోర్స్ పర్సన్లుగా ఆస్ట్రేలియాలోని న్యూకాజిల్ విశ్వవిద్యాల యానికి చెందిన డాక్టర్ అసది శ్రీనివాసులు, ఉజ్బెకిస్థాన్‌లోని సమర్‌కండ్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీకి చెందిన డాక్టర్ మహమ్మద్ గౌస్ గాలేటీ వంటి ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన విశ్వవిద్యాలయాలకు చెందినవారు. ప్రోగ్రామ్ అనుకూలీకరించిన ఆచరణాత్మక అభ్యాస అనుభవాలతో అనుబంధించబడిన ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ను కలిగి ఉంది. ప్రోగ్రామ్ యొక్క లక్ష్యాలు మరియు ఫలితాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు డేటా సైన్స్ యొక్క హెచ్‌ఓడీ మరియు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్. మహమ్మద్ షఫీ వివరించారు. ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగారెడ్డి అధ్యాపకులను ఉద్దేశించి,అభివృద్ధి చెందుతున్న కంప్యూటర్ సైన్స్ రంగాలలో జ్ఞానాన్ని పొందడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లోని న్యూ రాయ్‌పూరలోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి (ఐఐటి) చెందిన డేటా సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రొఫెసర్ డాక్టర్ కె.జి. శ్రీనివాస క్లౌడ్ కంప్యూటింగ్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరిం చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.లక్ష్మయ్య,హెచ్‌ఓడీ-సీఎస్ఈ,డాక్టర్ ఎం.రోషిణి, హెచ్‌ఓడీ-సీఎస్ఈ (ఏఐ),బి.శ్రీకాంత్,కార్యక్రమ కో-ఆర్డినేటర్, డీన్స్‌వివిధ విభాగాల హెచ్‌ఓడీలు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## మదనపల్లెకి తీవ్ర అన్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వం



- సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు ఆరోపణలు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వంతో మదనపల్లి నియోజక వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు ఆరోపించారు. మంగళవారం మదనపల్లె సమస్యలపై స్థానిక ఎస్టీయు భవన్ నందు సీపీఐ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పి.ఎల్.నరసింహులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వేలాదిమంది పేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందిస్తున్న మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడాన్ని తప్పుపట్టారు. పేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందించాల్సిన ప్రభుత్వాలు వైద్యాన్ని వ్యాపారంగంగా మార్చడం,వ్యాపారవేత్తలకు ప్రభుత్వ ఆసుపత్రులు అప్పగించడం సరైన పద్ధతి కాదని,మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ప్రభుత్వమే కొనసాగించాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ మాట్లాడుతూ కడప నుండి మదనపల్లి మీదుగా బెంగళూరుకు రైల్వే లైను గత ప్రభుత్వం దారి మళ్ళీ ఇచ్చిందని,ఈ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాయచోటి మదనపల్లి మీదుగా బెంగళూరుకు రైల్వే లైను నిర్మిస్తామని హామీ ఇచ్చారని,ఆ హామీని వెంటనే నెరవేర్చాలని,హంద్రీ-నీవా కాలవ పనులు వెంటనే పూర్తి చేయాలని, మదనపల్లి దాహార్తిని తీర్చడానికి ఏర్పాటుచేసిన చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ మరవ పనులు పూర్తి చేసి రాబోయే వేసవికి మదనపల్లి ప్రజలకు త్రాగునీరు అందించాలన్నారు. అనంతరం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి మాట్లాడుతూ మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైలు దగ్ధం చేసినటువంటి కేసు విషయం అటకెక్కించారని,అందులో దోషుల్ని ఏమాత్రం శిక్షించలేదని,22-ఏ ఫైళ్లలో జరిగినటువంటి అవకతవకలపైన ప్రభుత్వం ఏమిచర్యలు తీసుకున్నారో అర్థం కాలేదని,భూములు కోల్పోయిన రైతులకు కూటమి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. తమ గోడును ప్రభుత్వానికి విన్నవించుకున్న కూటమి ప్రభుత్వం ఏమాత్రం రైతులకు న్యాయం చేయలేదన్నారు. చంద్రబాబు నాయుడు బీటి కళాశాలకు ఇచ్చినటువంటి హామీని వెంటనే నెరవేర్చాలని,బీటీ కళాశాల భూముల్ని ప్రభుత్వం వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకొని,బిటి కళాశాలను యూనివర్సిటీగా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రెడ్డి,తిరుమల,సూరి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేకోడూరు స్టేషన్ అభివృద్ధికి సహకరించండి

-డి ఆర్ యు సి సి మెంబర్ తల్లం భరత్ కుమార్ రెడ్డి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయాలని గుంతకల్లు రైల్వే వినియోగదారుల సలహా కమిటీ సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాను కోరారు. రైల్వే కోడూరు రైల్వే స్టేషన్ నందు చెన్నై ఎక్స్ప్రెస్ రైళ్లకు స్టార్టింగ్ కల్పించాలని పేదలకు ఎంతగానో ఉపయోగపడే మరికొన్ని ప్యాసింజర్ రైలను ఈ మార్గంలో ప్రవేశ పెట్టాలని కోరారు. ఇంటర్సిటీ ప్యాసింజర్ రైలు రద్దు చేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని కోరారు. నంద్యాల డెమో ప్యాసింజర్ రైలును పుల్లంపేట అనంతరాగంపేట సెట్టిగుంట రైల్వే స్టేషన్ల నందు స్టాపింగ్ కల్పించాలని కోరారు. అనంతరం రాజంపేట రైల్వే డివిజన్ పరిధిలోని రైల్వే సమస్యలపై డిఆర్ఎమ్కో వినతిపత్రం అందజేశారు.

## చింతా రుక్మాంగద రావుకు “జ్యోతిష్య సామ్రాట్” బిరుదు ప్రధానం




**పీలేరు మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా, పెనుమూరు మండలం, పెనుమూరు గ్రామానికి చెందిన చింతా రుక్మాంగద రావుకు “జ్యోతిష్య సామ్రాట్” బిరుదును, పీలేరుకు చెందిన అంతర్జాతీయ బహుభాషా నాటక, సినీ రంగ కళాకారుడు ఖాదర్ బాష షేక్ కు 2025 సంవత్సరానికి గాను “నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేషనల్ ఐకాన్ అవార్డు”ను ప్రధానం చేశారు. అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ పంచమ వార్షికోత్సవం, సావిత్రిబాయి పూలే 194వ జయంతిలు పురస్కరించుకుని సోమవారం హైదరాబాదు రవీంద్ర భారతి ప్రధాన రంగ వేదికపై ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని వివిధ రంగాల్లో నిష్టాతులై, సమాజానికి ఉపయోగపడుతున్న 60 మంది ప్రముఖులను సంస్థ గుర్తించి, వారు చేస్తూన్న సేవా రంగాలను అనుసరించి, వేర్వేరు పురస్కారాలతో వీరిని సత్కరించుకుంది.

## ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని వన్ మ్యాన్ కమిషన్‌కు వినతిపత్రం



**కేవి పల్లె మేజర్ న్యూస్:** ఎస్సీ షెడ్యూల్ కులాల వర్గీకరణ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ పీలేరు నియోజకవర్గ నాయకత్వం వన్ మ్యాన్ కమిషన్ కు వినతిపత్రం అందజేశారు రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేసే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వన్ మాన్ కమిషన్ చైర్మన్ గా రాజీవ్ రంజన్ మిశ్రా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ని నియమించడం జరిగిందని ఈ కమిషన్ 21వ తేదీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకున్న సందర్భంగా పీలేరు నియోజకవర్గం నుండి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్, కో ఇన్చార్జిలు ముల్లంగి రెడ్డప్ప, అమరాల వెంకటరమణ ఆధ్వర్యంలో పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి ఎంఆర్పీఎస్, ఎం ఎస్ పి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కమిషన్ గారికి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మహా జననేత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల వర్గీకరణ లక్ష్యసాధనకై అలుపెరగని ఉద్యమాలు చేస్తున్నామని దాని ఫలితంగానే నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఏక్ సభ కమిషన్ నియమించడం చాలా గర్వించదగ్గ విషయమని ఈ కమిషన్ హ్యాపీ వక్రీకరణకు అనుకూలంగా మా వినతి మేరకు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని వీలైనంత త్వరగా వర్గీకరణ చేయాలని చేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు ముస్తూరు విశ్వనాథ, ఎం ఆర్ పి ఎస్ మండలం ఇన్చార్జ్ చరణ్, గంత బాలకృష్ణ, గురు ప్రసాద్, రాము,యువ నాయకులు గండికోట రెడ్డి కుమార్, నరసింహ, అన్నవరం, భాస్కర, నాగరాజ, రాజశేఖర్, రవిశ్వరయ్య, ముత్యాలు, కృష్ణయ్య, ప్రసాద్, రెడ్డప్ప, రెడ్డి ఆంజనేయులు, రాము, గంగాధర, నందు, కృష్ణ, యశస్విని, సరోజ, ఎం ఎస్ పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాదరవల్లి భౌతికకాయానికి నివాళులర్పించిన డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి

**సంబేపల్లి: మేజర్ న్యూస్:** సంబెపల్లి మండలం, దేవపట్ల గ్రామానికి కట్టుగుత్తపల్లి చెందిన పాలగిరి ఖాదర్ వలి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన భౌతిక గాయానికి మంగళవారం రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ఖాదరవల్లి ప్రతి ఒక్కరితో సౌమ్యంగా ఉండేవాడని నేడు ఆయన మృతి చెందడం చాలా బాధాకరంగా ఉందన్నారు. ఖాదరవల్లి కుటుంబన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఆయన అన్నారు



## పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- వైస్ ఎంపీపీ కదిరిచేను రెడ్డమ్మ - ఏ డి డాక్టర్ విజయకుమార్

**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి జనవరి 21 సుండుపల్లి మండలంలోని పశువుల సంరక్షణ లో భాగంగా పాడి రైతుల కోసమే పశు ఆరోగ్య శిబిరాలు నిర్వ హిస్తున్నట్లు పశు సంవర్ధక సహాయ సంచాలకులు డాక్టర్ విజయకుమార్ తెలిపారు. సుండుపల్లి మండలంలోని రాయవరం గ్రామపంచాయతీలోని జంగంపల్లి, హరిజనవాడ, గ్రామాలలో అలాగే రాయవరం కస్పానందు పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శిబిరాల్లో 61పశువులకు ప్రథమ చికిత్స, 29గర్భకోశ సమస్య వున్నపశువులకు, 12 పశువులకు కృత్రిమ గర్భధారణ, 10 పశువులకు సూక్ష్మ పరీక్షలు,30పశువులకు, 45దూడలకు, 760 గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. 640గొర్రెలకు పారుడు వ్యాధికి వాక్సిన్ అందజేశారు.